శ్రీ

చింతామణి.

ఇది మాసమున కొకసారి ప్రకటింపఁబడును.

సంపుటము 3.] రాజమహేంద్రవరము విజయసంవత్సర శ్రావణమాసము. [సంచిక ౨.

కృతివిమర్శనము.

రుక్మిణీపరిణయము— గోదావరీ మండలములోని పీఠికాపురసంస్థానాధిపతులగు శ్రీ రావు నీలాద్రిమాధవరాయ నృపాలునిచేఁ గవిసార్వభౌముఁడని బిరుదొందిన కూచిమంచి తిమ్మకవిచే రచియింపఁబడిన యీ గ్రంథమును రాయబహద్దూరు పసప్పాకము అనంతాచార్యులవారి పుత్త్రులగు మ- రా- శ్రీ శ్రీనివాసాచార్యులు బీయే గారు లేఖక ప్రమాదజనిత దోషరహితముగాఁ బరిశీలించి మంచికాగితములమీఁద చక్కఁగా ముద్రింపించినారు. వీ రిట్టి పూర్వ గ్రంథములను మఱికొన్నిటిని గూడఁ బరిశీలించి ముద్రింపింపఁ బోవుచున్నారనియు వినుచున్నాము. ఈపని మిక్కిలి లోకోపకారకమయినది. ఇదివఱకు చెన్నపురిలో ముద్రింపఁబడిన తెలుఁగు పుస్తకములనేకములు తప్పుల కుప్పలుగా నుండి చదువువారికి వ్యథ కలిగించుచున్నవి. వీరీపనిని విడువక లోకోపకారముగా కొనసాగింతురేని, చదువువారికి శుద్ధప్రతులు లభించుభాగ్యము కలుగుటయేకాక ముద్రితములు కాకపోవుటచే మూలఁబడియున్న సద్గ్రంథము లనేకములు పయికివచ్చి భాషాభివృద్ధియు కలుగవచ్చును. కాఁబట్టి యీపనికిఁ బూనినందునకయి శ్రీనివాసాచార్యులవారి నభినందించుచు నముద్రితములైన మంచిపుస్తకముల నింకను బ్రచురించుటకుఁ బ్రోత్సాహపఱుచుచున్నాము.

కవిసార్వభౌమాది బిరుదములనొంది సుప్రసిద్ధుఁడయిన కవియొక్క శైలి మొదలగు వానినిగూర్చి మేము పొగడవలసిన యావశ్యకము లేదు. ఆధునికకవులలో ని
గ్రంథములను సలక్షణమయిన మృదుమధుర పాకమున రచియించినకవి మఱియొ
డును లేఁడు. రుక్మిణీపరిణయ మీకవి రచియించిన గ్రంథములలో నెల్ల
టచే కవి దీనియందుఁ గొన్నివిషయములలో నెక్కువప్రౌఢిమను జూ
ఈగ్రంథమునకంటె ముందుగా కవి భల్లాణచరిత్రమును రచియి
గు రామాయణమువలనఁ దెలియవచ్చుచున్నది. ఈకవి గో
పీఠికాపుర సంస్థానములోని కందరాడ గ్రామమ

స్థలము పిఠాపురమునకు సమీపమునందున్న చంద్రమపాలెము. ఈతఁడీ రుక్మిణీ పరిణయమును శాలివాహన శకవర్షములు ౧౬౩౭వ సంవత్సరమునకు సరియైన క్రీస్తుశకము ౧౭౧౫వ సంవత్సరమునందు రచించి ముగించెను. ఈకవి ౧౭౧౫వ సంవత్సరమునకును ౧౭౪౦వ సంవత్సరమునకును నడుమను సింహాచల మాహాత్మ్యము, నీలాసుందరీపరిణయము, రాజశేఖరవిలాసము, అచ్చతెలుఁగు రామాయణము, సారంగధర చరిత్రము, సాగరసంగ మాహాత్మ్యము, అను గ్రంథములను చేసి ౧౭౪౦వ సంవత్సరమునందు సకలలక్షణసారసంగ్రహమును ముగించెను. అటుతరువాత ౧౭౫౦వ సంవత్సరమునందు రసికజనమనోభిరామమును శృంగారప్రబంధమును, ౧౭౫౪వ సంవత్సరమునందు సర్పపురమాహాత్మ్యమును, ౧౭౫౬వ సంవత్సరమునందు శివలీలావిలాసమును, కవి రచియించెను. అటుపిమ్మట నీకవిచే రచియింపఁబడిన గ్రంథము లేవియుఁ గానఁబడవు. కాఁబట్టి తిమ్మన ౧౭౧౫వ సంవత్సరము మొదలుకొని ౧౭౫౬వ సంవత్సరము వఱకును గ్రంథరచన చేసెను. కడపటి గ్రంథమయిన శివలీలావిలాసము చేసిన శీఘ్రకాలములోనే కవి పరమపదమును పొందియుండును. కవియొక్క జన్మకాలము నిశ్చయముగా తెలియకపోయినను మొదటి గ్రంథమయిన రుక్మిణీపరిణయమును రచించునప్పటికి యిరువది సంవత్సరము లుండునని యూహచేయవచ్చును. కాఁబట్టి యీకవి యఱువది సంవత్సరములకంటె నధికకాలము జీవించెను. ఇతఁడచ్చతెలుఁగు గ్రంథములను చేయుటచేత నధికప్రసిద్ధిని బొంది యభినవ నన్నయభట్టని పేరుపడెను. ఈతఁడు శివభక్తుఁడయి తాను రచియించిన గ్రంథముల నన్నిటిని పిఠాపురమునందలి కుక్కుటేశ్వరస్వామి కంకితము చేసెను. ఈయన కవనమునం దచ్చతెలుఁగు పదము లధికముగా నుండును. కవనధోరణి తెలియుటకయి రుక్మిణీపరిణయములోని కొన్ని పద్యముల నిం దుదాహరించుచున్నాము:—

ఉ॥ విందుమ మందు వీనుఁగవ విందుగఁబొందుగ నందునుంద నా
నందము నందము న్మెఱయు నవ్యవిలాస కళాసముగ్రుఁడై
సుందరమందహాస రుచిశోభిల శ్రోఁతలఁ గూడియాడు గో
వ నిఁ జెంద ముక్ జెలులు వేమఱు నేమివ్రతంబు నోఁచిరో.—ఆ. ౧

ముద్దుఁబలుక్ ఘనసారము నిద్దపు మేనితావి కా
గంధ్రిము విసారము తేటమిటారిచూపు శ్రీ
హాకారము నవ్వుమొగంబు పట్టుదా
కారము మోవి వ రామకుక్.—ఆ. ౨.

నందుకొని పనిచేయుచు, తీరికగానున్నప్పు డాంగ్లేయ భాషయందు గృషిచేయు చుండెను. ఇట్లు కొంతకాలము గడచినతరువాత అమెరికాదేశమునుండి యామె కొక యామంత్రణము వచ్చెను. అందువలన ౧౮౮౬వ సంవత్సరమునం దామె యమెరికా ఖండమునకుఁ బోయెను. ఆదేశపాఠశాలయందు జిత్రములగు వస్తువులను జూపి వానినిబట్టి పాఠములనునేర్పు పద్ధతినిజూచి బాలికలయుపయోగమునిమిత్తము మరాటీభాషయందు చిన్నపుస్తకములను రచించెను. అమెరికా ఖండమునం దున్నకాలములో నగ్రవర్ణపు హిందూవితంతువుల దుర్దశనుగురించియు, స్త్రీవిద్యవలని లాభములనుగూర్చియు నుపన్యాసములిచ్చుచు 'హిందూదేశపు అగ్రవర్ణస్త్రీ'యను గ్రంథము నాంగ్లేయభాషను రచించి దానిమూలమున స్వదేశీయులును, సహోదరురాండ్రునగు హిందూయువతుల దుస్స్థితిని అమెరికాదేశస్థులకుఁ దేటబరచెను. పరోపకారపారీణులును నాగరికాగ్రగణ్యులు నగు అమెరికాఖండవాసులు కొందరు సంఘముగాఁజేరి రామాభాయిగారు ఇండియాదేశములో జేయదలచిన ఘనకార్యమునకు బదిసంవత్సరముల వఱకును తగు ద్రవ్యసహాయమును, ఇతర సహాయమును జేసెదమని వాగ్దానము జేసిరి. వెంటనే రామాభాయి మనదేశమున కువచ్చి బండార్కరు, రానడి మొదలగు ఘనుల సహాయముచే బొంబయినగరమున 'శారదాసదనమ'ను పేరిట అగ్రవర్ణపు వితంతువులకు భోజనమిచ్చి విద్య గఱపు శాలనొకటి ౧౮౮౯వ సంవత్సరమున స్థాపించెను. ఈపాఠశాల దిన దినాభివృద్ధినొందుచు వెలుగొందుచున్నది. దీనియందు క్రైస్తవమతము మొదలగు నితర మతములు బోధింపబడకపోవుటవలన వితంతు విద్యార్థుల సంఖ్య నానాటికి వృద్ధినొందుచున్నది. పండిత రామాభాయిగారు సంస్కృతమున తమశిష్యురాండ్రకు పాఠములు నేర్పుటయేకాక దేశసంచారముచేయుచు పలుచోట్ల నిట్టి పాఠశాలాస్థాపనకై మిగుల పాటుపడుచున్నారు. ౧౮౮౯వ సంవత్సరము బొంబయి నగరములో జరిగిన దేశీయమహాసభకుఁ బోయిన ఘనులందరు నీమె దర్శనము జేసియుందురు. అప్పుడు జరిగిన సంస్కారవిషయ సభలో నీమె యుపన్యసించి ఇట్టి నారీమణు లీదేశమున నెక్కుండ్రు కానఁబడిరేని మనదేశస్థితి చక్కనగుట కెంతయును సందియము లేదు. ఈమె యుద్యమములను కొనసాగింప భగవంతుని సదా ప్రార్థింపుచున్నాము. ఈమెయొక్క సమీప బంధువగు అనందభాయిజ్యోషిగారి విషయమయి ఇదివరలో వ్రాసియున్నాము. వీరి సచ్చరిత్రము నవలంబించి హిందూసుందరు లనేకులు మనదేశాభివృద్ధికిఁ బ్రయత్నింతురుగాక!

మహామహోపాధ్యాయ మహేశచంద్రన్యాయరత్న సి. ఐ. ఇ.

హంగేరియాదేశపు వార్తాపత్రికలలో నొకటియగు 'భానువారవార్తాపత్రిక' యందు మహామహోపాధ్యాయ న్యాయరత్న సి. ఐ. ఇ. గారి విషయమయి ఈ క్రిందవ్రాసిన ప్రకారముగా వ్రాయఁబడియున్నది.—

"కలకత్తానగరమందలి దొరతనమువారి సంస్కృత కళాశాలాధ్యక్షులగు మహేశచంద్రగారు సంస్కృతభాషయందు మిగుల ప్రవీణులు. బంగాళా రాజధానియందలి హవురామండలములోని నరిత్తను గ్రామమందు ౧౮౩౬న సంవత్సరము ఫిబ్రవరు నెల ౨౨వ తేదీని జననమొందిరి. ఈయన ఘనతకెక్కిన భట్టాచార్య బ్రాహ్మణ కుటుంబములోనివారు. ఆయన ముఖచర్యనుబట్టి పండితాగ్రగణ్యుఁడగు బ్రాహ్మణుఁడని స్పష్టముగా దెలియవచ్చుచున్నది. విద్యాధికతను బట్టియు, జ్ఞాన సామర్థ్యాది గుణవిశేషతనుబట్టియు, అనేకశతాబ్దములనుండి నేటివఱకు బ్రాహ్మణులు తక్కిన జాతులవారికంటె ప్రావీణ్యమును వహించి, అనేకలక్షల హిందువుల కంటె ఘనతవహించి యున్నారు.

మహేశచంద్రుని పూర్వీకులు మిగుల ఘనతకెక్కినవారై యున్నారు. ఆయన తండ్రిగారగు హరిశ్చంద్రతర్కరత్నగారు సంస్కృతపండితులని మిక్కిలి ప్రసిద్ధి గాంచిరి. చిన్ననాటనుండియు మహేశచంద్రగారు తమదేశమునుగురించిన పురాతన గ్రంథశోధనయందాసక్తిగలిగియుండిరి. పండ్రెండువత్సరముల ప్రాయమునకు పూర్వమే ఠాకూరుదాస్ చరమంజీగారను పండితునియొద్ద విద్యాభ్యాసము చేయుటకయి మహేశచంద్రగారు రాక్సీగంజ్‌కి పంపబడిరి. ఆయనపిల్లవానిని తనకుటుంబములోనికిఁ జేర్చుకొని కుమారునికంటె నెక్కువగా జూచుచుండిరి. కొంతకాలమయినవెనుక మహేశచంద్రగారు కలకత్తానగరమునకుఁ బోయి దొరతనమువారి

...స్త్రపాఠశాలలోని పండితులయొద్ద విద్యాభ్యాసము చేయుచు జ్యోతిస్వరూపు

...పంజాబుదేశపు సన్యాసిదగ్గరగూడ పాఠములు నేర్చుకొనుచుండెను. ఈ

...సిగారు వేదార్థమునుగూర్చి, ఫ్రెంచిదేశపు వేదాంతియగు కోమ్టుగారి సిద్ధాం

...పరించియుండు ఖండనసిద్ధాంతమునుగూర్చియు బాఠములుచెప్పుచుండిరి.

...శచంద్రగారు జ్యోతిశ్శాస్త్రమును, పతంజలియు, మీమాంసదర్శనము

...నవ్వుచువచ్చిరి. తుదకు కాశీపట్టణమందు మహేశచంద్రగారు

...సమును పూర్తిచేసిరి. [సశేషము.]


ఆ. సుందరరామయ్య.



వాయువు, సూర్యుఁడు.

పూర్వమొకప్పుడు తమయిద్దఱిలో నెవ్వఁడధికుఁడని వాయుదేవునకును సూర్యునకును వివాదము సంభవించెను అప్పుడు వారామార్గమున నొకబాటసారి పోవుచుండఁగాఁ జూచి వానిపయిబట్టను ముందుగా నెవ్వరు తీయించివేయఁ గలుగుదురో పరీక్షించి దానినిబట్టి తమతమ సామర్థ్యతారతమ్య నిర్ణయమును చేసికొనుటకునిశ్చయించుకొనిరి వాయువు ముందుగా తనబలమును చూపుట కొప్పుకొని సూర్యుఁడు మేఘములచాటునకుఁ దొలఁగఁగా, వాయుదేవుఁడు పర్వతగుహలు మాఱుమ్రోయునట్లుమహాధ్వనితో బయలుదేఱి తనకు వానను గూడ తోడుపఱుచుకొని యామార్గస్థునిమీఁదఁబడి చలిచేత వజవజవడఁకునట్లుగా వీచుచు వానిమీఁదఁ దనబలమునంతను జూపసాగెను గాలి గట్టిగా కొట్టినకొలఁదిని వాఁడంతకంతకు శీతముచే నధికబాధపడుచు పయిబట్టనుదీసి వేయుటకు మాఱుగా మఱింతగట్టిగా కప్పుకొని నెత్తిమీఁదసహితము ముసుఁగు వేసికొన నారంభించెను అంతట సూర్యుఁడు మెల్లగా మేఘమండలములోనుండి నిశ్శబ్దముగా బయలువెడలి తనకిరణప్రసారముచేత చలినంతను తఱిమివైచి గాలివానపాలై యలసియున్న యాపాంథుని మీఁదవేఁడికిరణములు సూటిగాపఱపి యుష్ణముచే దేహమంతయు చెమ్మటపట్టునట్లుచేసెను ఆయెండవేఁడిమికి వాఁడుబయల నిలువలేక యొకచెట్టునీడకు పరుగెత్తి తనపయిబట్టతీసి క్రిందఁబడవైచెను


గీ మీఁదఁబడి తీవ్రభాషలు మిగులఁబలికి
బలిమిమైఁ బనిచేయింపఁగలుగుకంటె
దూరముననుండి మేనంటితూలనాడ
కెంతపనినైన వడిగఁ జేయింపవచ్చు



సింహము, మృగములు-

ఒకనాఁడు సింహమును మఱికొన్ని మృగములును జేరి సంధిచేసికొని తామితరులమీఁద దాడివెడలునప్పుడుగాని తమమీఁద నితరులు దండెత్తినప్పుడుగాని పరస్పర సాహాయ్యము చేసికొనుచుండుటకయి యొడంబడిక యేర్పఱుచు కొనెను అటుతరువాత నొకసారి సింహమును మఱిమూఁడు మృగములును గలిసి బయలుదేఱి వేఁటకుఁబోయి యొకబలిసిన జింకను బట్టుకొని చంపెను వానిలో నొక మృగము సంధినిబంధనల ప్రకారముగా జింకను నాలుగు భాగములుగా భాగించి ముందుగా తనయిష్టమువచ్చిన భాగమును పట్టుకొనుటకయి నాలుగు భాగములను రాజుముందు పెట్టెను అంతట సింహముభాగములను వేఱువేఱ వ్రేలితోఁ జూపుచు "ఇది నేను సింహమునయినందున వంశపరంపరాగత స్వాతంత్ర్యముచ్చేత నాకు రావలసిన యగ్రభాగము అది మనము చేసికొన్న యొడంబడికనుబట్టి శత్రువుతో యుద్ధము చేయవలసి వచ్చినప్పుడు విశేష భారము నా బాహువులమీఁదనే పడవలసి యుండుటచేత నాకు రావలసినభాగము ఆవలిది నేను మృగరాజనగుటచేత ప్రజలయిన మీరరియర్పణముగా నాకు సమర్పింపవలసిన భాగము ఆ మిగిలినది నాకిప్పుడు క్షుద్బాధ యధికముగా నుండుటనుబట్టియు నావద్ద పూర్వసంచితములేకపోవుటనుబట్టియు నేననివార్యముగా గ్రహింపవలసిన భాగము కాఁబట్టి బుద్ధిమంతులయిన మీరీనాలుగుభాగములును నాకు వదలివేసి మేఁతవెదకుకొనుటకయి యింకొక చోటికి శీఘ్రముగాఁ బొండు" అని ...బంపివేసెను

సీ. తనకు నధికునితోమైత్రి యాచరింప
...జమయిన సౌఖ్యము లభింపనేరదెపుడు
...కములఁ దనతోడి సమములతోడఁ
...యె సర్వదా శ్రేయమిచ్చు



సింహము, ఎలుక.

సింహమొకటి యెండలోఁ దిరిగి యలసివచ్చి యొక మఱ్ఱిచెట్టునీడను పరుండి నిద్రించుచుండఁగా నెలుకయొకటి పరుగెత్తుకొనివచ్చి దానిమీఁదినుండి దుముకుట తటస్థించెను దానిపాదములు సోఁకుటచేత మేల్కొని సింహ ములికిపడిలేచి నిద్రాభంగము చేసినందునకయి మహారోషముతో చేయెత్తి యా యెలుకను కొట్టి చంపఁబోయెను అప్పుడా యెలుక భయముచేత దేహముకంపమొంద గద్గదస్వరముతో "స్వామీ! నేను క్షుద్రజంతువను దేవరవారి మహిమ నెఱుఁగలేక యవివేకముచేత నేనుజేసిన యీ యపరాధమును క్షమించి నాకు ప్రాణదానము చేయుఁడు మృగ సార్వభౌములయిన యేలినవారు దండనార్హములయిన మహాజంతువులపయిఁ బ్రయోగింపవలసిన యీ నఖములను నావంటి యల్పజంతువు రక్తముతో మయిల పఱుచుట ధర్మము కాదు" అనిదీనముగా వేఁడుకొనెను ఆయార్తవాక్యములకు హృదయము కరఁగినదయి సింహము కరుణించి దానిని చంపక విడిచిపెట్టెను అంతట మూషకము తాను బ్రతికియున్నంత కాలమును మేలుమఱవనని పలికి మ్రొక్కి వీడ్కొని తన బొఱియలో దూఱెను.
అటుతరువాతఁ గొంతకాలమునకు సింహమాహారము నిమిత్తము వనమునందు విహారము చేయుచువచ్చి ప్రమాదవశమున వేఁటగాఁడు పన్నిపోయిన వలలోఁబడి యా పాశమునుండి తప్పించుకొనుటకు శక్యముకాక భయంకరముగా నఱచు
పడుచుండఁగా, ఎలుక దాని కంఠస్వరము విని తన కలుగులోనుం
నిలిచి, తానుమున్నుపకారము పొందిన యెలుకయగుట తెలి
వలదని చెప్పి కృతజ్ఞతబయల్పడునట్లుగా కోమలములయిన

వచ్చి లోపల వలత్రాళ్ళన్నియు తెగఁ గొఱికి సింహమును మృత్యుముఖమునుండి విడిపించెను

గీ॥ కొన్నివేళల నల్పులుకూడఁ దాము
ఘనులకును దోడుచూపంగఁ గలిగియుండ్రు,
కావునను దాము ఘనులంచుగర్వపడక
సర్వజనులకు నుపకృతి సలుపవలయు.




గ్రద్ద, కప్ప, యెలుక.

ముండ్లపొదలతో నిండియున్న యొకగుంటయొక్క స్వామ్యము నిమిత్తమయి యొకదినమున నెలుకయు కప్పయు తగవులాడ నారంభించెను ఆతగవులాట యంత కంతకు ముదిరి కొన్నిదినములలో ఘోరయుద్ధముగా మాఱెను. ఆయుద్ధములో మధ్య మధ్య మూషకము తనకన్నములోనుండి యాకస్మికముగా పయికివచ్చి శత్రువు మీఁద గాయపఱిచి మరలపోయి తనకలుగులో దూరుచువచ్చెను ఆకపట యుద్ధమునకు కప్ప రోషముతో "ఓపిఱికిపందా! నీవెప్పుడును దొంగవలె కన్నములో ఱుపాటున మీఁదపడుదువుగాని ధారాళముగా నెదుటనిలిచి రణశూరుని కుషముగలదానవు కావు. నీవద్ద నిజమయిన మగతనమున్న పక్షమున గా నాతోయుద్ధముచేయుము" అని పిలిచి ద్వంద్వ యుద్ధ మెలుకయు కప్పయు గట్టుమీఁదికివచ్చి నిలిచి గదలకు

మాఱుగా చేతులలో చెఱియొక ఱెల్లుపుడక యుధరించి గదాయుద్ధమున కారంభించెను అద్దియంతయు పయినుండి చూచుచున్న గ్రద్దయొకటి మింటినుండి బాణమువలె వాని మీఁద వ్రాలి యాపోటుబంట్లరెంటిని చెఱియొక కాలితోను గోళ్లసందున నిఱికించు కొని యెగతన్నుకొనిపోయి యొకచెట్టుకొమ్మమీఁద పెట్టుకొని కూరుచుండి యాప్యాయ నముగా భక్షించెను

గీ॥ ఒక్కచోటను పనియించుచుండువార
లొండొరులతోడఁ బోరాడుచుందు రేని,
హానియిర్వురకును గల్గుఁగాన, నట్టి
మనుజు లైకమత్యంబుతో మనఁగవలయు



చెడ్డకుక్క.

ఒకమనుష్యుఁ డొక కుక్కను పెంచెను అది యింటికివచ్చిన వారిమీఁదనెల్ల మొఱుగుచు కనఁబడినవారినెల్ల కఱువఁబోవుచు వచ్చుటచేత వాఁడు దానిమెడ కొక ద్దగుదెకఱ్ఱను కట్టి విడిచిపెట్టెను ఆ వెఱ్ఱికుక్క యాగుదెకఱ్ఱ తనకు గౌరవ సూచకమయిన యలంకారమనుకొని మఱింతగర్వముకలదయి తనతోడికుక్కలతో హితము లిన్నగా మాటాడక వానిముందు తనయాధిక్యమును జూపుచు వానితో
లిసి మెలఁగుటయే తనకు లాఘవమని భావించుకొనుచుండెను ఇట్లది గర్వము
జ్రువీఁగుచుండఁగా దానిచే ననాదరముచేయఁబడిన మిత్రవర్గములో నౌ
ముసలికుక్క యొక్కటి దానివద్దకువచ్చి "ఓచెలికాఁడా! నీవిషు
ంచుకొని కులుకుచున్న యీగుదెకఱ్ఱను జూచి నీవు నిగ్గుపడవ
లసిన పనిలేదు. నీదుష్టచేష్టలను జూచి నిన్ను శిక్షించుటక
యజమానుఁడు దీనిని నీమెడను గట్టినాఁడేకాని నిను

కాఁబట్టి యిది చూచుకొని విశ్వాసము మఱచి పొంగఁబోకు" అని బుద్ధిచెప్పి దానికి గర్వభంగము చేసెను

గీ. తల్లిదండ్రులు చెప్పుహితంబువినక
దుష్టవర్తనులై స్వతంత్రులమటంచు
నెక్కుడురు బాలకులు కొందఱక్కటకట!
సిగ్గుపడరార తమదు మశ్శ్రేష్టులకును



టేకుచెట్టు, జెల్లుగడ్డి-

నదీతీరమునందున్న యొక టేకుచెట్టు పెద్దగాలిచేత విఱిగిపోయి నదిలో కూలి ప్రవాహవేగముచేతఁ గొట్టుకొనిపోవుచు, నదియొడ్డున పెరిగియున్న జెల్లుగడ్డిలో తన కొమ్మలు తగులుకొనఁగా నిలిచి, అంతటి ఝంఝామారుతమున కా జెల్లుగడ్డి యెట్లు తాళఁగలిగెనోయని యాశ్చర్యపడి "నావంటి దృఢమయిన మహావృక్షమును సహితము విఱిచి నేలఁగూల్పఁగలిగిన యోరుగాలికిసహించి బలహీనతృణమవయిన నీవెట్లు సురక్షితముగా నిలువఁగలిగితివి?" అనిదానినడిగెను "ఆమహావాయువు నెదిరించుట నిష్ఫలమని తెలిసికొని నేనాసమయమునందు నీవలె స్వబలమునునమ్మి తలయెత్తుకొని ప్రతిఘటించి నిలువక గాలియొక్క యుద్రేకమడఁగువఱకును కొంతసేపు తల వంచుకొని యొదిగియుండి దానిని నామీఁదినుండి పోనిచ్చి గాలివడి తగ్గినతరువాత మరఁ ...యట్లు తలయెత్తుకొని నిలువఁగలిగినాను" అని యదియుత్తరమిచ్చెను

గీ. విక్కువిఱుగఁబడుటకంటె వినయమున నె
...ధికప్రయోజన మెందు సంఘటిల్లు.
...లమోర్పునఁ దలవంచుకొన్న
...ఁ దలయెత్తుకొనఁగవచ్చు.



గొఱ్ఱెతోలు కప్పుకొన్న తోడేలు.

ఒకతోడేలు గొఱ్ఱెతోలు కప్పుకొనివచ్చి గొఱ్ఱెలమందలోఁ బ్రవేశించి ఒ మానుని కనుమానము కలుగకుండ రాత్రివేళ నొక్కొక్క గొఱ్ఱెనేచంపి భక్షి మొదలుపెట్టెను. ఈప్రకారముగాఁ గొన్నిదినములు జరగినతరువాత గొల్లవాఁ మోసమును కనిపెట్టి, గొఱ్ఱెవేషము వేసికొనియున్న యాతోడేలు మెడకొకతా బిగించి, చేరువనున్న చెట్టుకొమ్మకు దానిని వ్రేలాడఁగట్టెను ఆవింతచూచి చు పట్ల పొలములలోనున్న గొల్లవాండ్రక్కడకువచ్చి గొఱ్ఱెనేల యురితీయు చున్నా యడిగిరి ‘‘ఇది గొఱ్ఱెవేషమువేసినతోడేలుగానినిజమయిన గొఱ్ఱెకాదు ఏవేషము నున్నను తోడేలును పట్టుకొన్నప్పుడెల్లను నేనీలాగుననే యురితీసెదను ’’ అని పయిని గప్పుకొన్న చర్మముతొలఁగించిచూపి వారిభ్రమ నివారణముచేసెను అప్ప వారందఱును మాయవేషము వేసినందున కిది తగినశిక్షయని సంతోషించి వె పోయిరి

గీ కపటవేషంబు వలనను గలుగువాని
వసుధ నిజముబయల్పడువఱకె నిలుచు,
కల్లతెలిసినపిమ్మట నెల్లజనులు
మోసగానిని ద్వేషింతు రీసుపూని



తోడేళ్ళు, గొఱ్ఱెలు.

తోడేళ్ళకును గొఱ్ఱెలకును దీర్ఘకాలము ఘోరయుద్ధము జరగిన తరువాత తుద కుభయపక్షములవారును విసిగిపోయి సమాధానపడి యింతటినుండి పోరు మాని సుఖముగా బ్రతుకవలెనని నిశ్చయము చేసికొనిరి గొఱ్ఱెలు తమ కావలి కుక్కలను డిచిపెట్టునట్లును, సంధియేర్పాటులను పూర్ణముగా చెల్లించువఱకును నమ్మకము లుగుటకయి తోడేళ్ళు తమపిల్లలను గొఱ్ఱెలవద్ద పూటపెట్టునట్లును, ఒప్పుకొందుమని డేళ్ళు రాయబారులను బంపఁగా గొఱ్ఱెలాయొడంబడిక కొప్పుకొని తమకావలి క్కలను బంపివేసెను సంధిపద్ధతుల ననుసరించి తోడేళ్ళు తమ పిల్లలను గొఱ్ఱెల ద్దకుఁ బంపఁగానే యవి తల్లులుదగ్గఱలేకపోవుటచేత నేడువ మొదలు పెట్టెను సందుచేసికొని తామిల్లడగా నప్పగించిన తమబిడ్డలను గొఱ్ఱెలు తిన్నగా చూడక డిపించినందున సంధిచెడిపోయినదని మిషపెట్టి తోడేళ్ళు గొఱ్ఱెలమీఁద దాడివెడలి వలికుక్కలు లేకపోవుటచేత నసహాయములయియున్న వాని పయినిబడి వాని న్నిటిని చంపి భక్షించెను

గీ॥ తెలివిగలవారు దుష్టులపలుకునమ్మి
యొక్కయప్పుడు నేమఱియుండఁదగదు;
ఆత్మరక్షణ మేమఱి యహితులాడు
తేనెమాటలు పాటింప హానివచ్చు

[సశేషము.]

కం. వీరేశలింగము.

పండిత రాజశతకము, ప్రథమము. (౨౮-పుట శేషము.)

మ॥ హరి పద్మండు; వసించుఁ గొండలు, దిశాహస్తీంద్రముల్మున్గ; వా।
శ్చరముల్ప్రోల్చును జోరఁ దొట్టి; జలము ల్చక్రంబులు న్గర్భముల్।
భరియించు, న్రవిచంద్రులు న్వరుసఁ దేల న్మగ్న నీయందుఁ గాం।
తు; రిఁక న్గోత్రలరయేని నీ రెవరు, నీదౌష్యత్వమే మంబుధీ॥ ౪౧॥

చ॥ పగడపుఁదీవ గుంపునకు భద్రము గాఁగు తత, రత్నరాశికిన్।
మొగిఁ జెదఁ గేంగు; ముచ్చటగు ముత్తెపుఁజిప్పల కెన్నఁ దండముల్।
పొగరు మొసళ్ళ పట్టి, నను ముక్కలుముక్కలు సేయుకుండ, వి।
డ, గణనసేయ నీధనము డక్కునదే సకలంబు నంబుధీ॥ ౪౨॥

ఉ॥ రావిచట న్గిరాతులశరంబులు నల్గడల, న్వధింపఁ గా;।
చావము లేదు; లేవు బహుబాధభయము; ల్వల లిందుత్రేల; వం।
చావని వీడి, లేడి శశిరాంశునిఁ జేర; నెవం డెఱుంగుడు।
దైవము రాహుదంతహతి దప్పకయుండఁగఁ జేయునంచిటన్॥ ౪౩॥

తే॥గీ॥ అఖిలగుణఖని నను విడియళులు సెందె। నయ్యో నిర్గంధ ముమ్మత్తయల రటంచుఁ।
గడు వగవకుము సంపెఁగ కలదె మధుప। కూటమునకు వివేక మాపాటియ హహా॥

మ॥ ఎవి మున్నింద్రుని వీట నందనమునం దిందిందిరంబించు పూఁ।
బొదలం ద్రొవ్వి రతేనెలాని రవముల్ప్రేల్పొందఁ గావించె; ని।
య్యదనన్ దౌడలు గొంతునెండ సుకుమారాలాపము ల్మాని య।
య్యది యే కోరెడు తేఁగుబువ్వులరసం బాసక్తిమై గ్రోలఁగన్॥ ౪౫॥

క॥ నందనజంబై సురతరు। బృందమరందములు గ్రోలు భృంగము విధిచేఁ।
బొందియులఁ గొడిసెపువ్వుల। యందుం దనుయాత్ర సలుప వాశించునయో॥ ౪౬

మ॥ లలిఁ గొంచెంబగు నీటసేనిఁ గృప మాలాకార యీ త్రాసికిన్।
గలుగం జేసితి పేసఁగి న్నిసుగు నెండల్గాయుచో దేఁ; నా।
బలుపుం గల్గఁగఁ జేయఁ జాలెతివినె విశ్వం బెల్ల నేకార్ణవో।
జ్జ్వలముం గాను మొగుళ్ళు పెన్జడుల తేవం జేయఁ గా జాలియున్॥ ౪౭॥

మ॥ నిను నాఘ్రాణముఁ జేసె; ముద్దుగొనె, నేన్నేమాటులాస్వాదనం।
బొనరించెన్; నమలెన్; ఘువిన్గినుకనయ్యో వైచె; దానన్వితన్।
గనకోరత్నము; లోనిసారమరయ న్గాఢాదృతింగోఁతి రా।
తను నిన్బిండిగఁ గొట్టకుండె, నిదె నుత్యంతమైన మేల్మిక గున్

ఉ॥ గండములందనందమగు కాంతల చన్గవ హారరాజితో
బొందెపు డొందునాయకపుఁ బొంకపుఁబచ్చ విర

ఢంది కిరాతికస్త్రీకసహో గురికొండల కందుపూస పే।
ర్లు దిపుడెంత కాంతి ధనహీనిని జెందితి నిందకుందగన్॥ ౪౯॥

మ॥ నిల నెందేఁ బోదలుండు లేడులును గుండె శ్శైనుఁబండు ల్నెమి।
ళ్ళులు; మిన్నందెడు చెట్టదే సుకృతి యీలోకమ్ములో; విన్మ నె।
చ్చెలి, చండెంబగు నెండ మండమెయి గాసించెందు వేదండ ము।
ఢల నాథుండు యదీయమై తనరు నీడం జేసు సౌఖ్యార్థియై॥ ౫౦॥

చ॥ చిలుకలు మాఁగుపండులని; చెన్నగుఁ దావులటంచుఁ దేఁటు లం।
చలునలి నాకరంబరుచుఁ; జక్కనినంజూడటంచుఁ గాకిగ్ర।
ద్దలు; గడు దోల భ్రాంతిఁగని తావక పుష్పభరంబు వచ్చు నా।
సలుగొనె; సీనిసమ్మెవరు శాల్మలి నీకు సవంచితు ల్భువిన్॥ ౫౧॥

చ॥ కని, కనువిందొనర్చుచును, గాన్పడ బూరుగుపూల్విశాలముల్,।
ఘనముగ వీనికిం దగుఫలంబులుఁ బండెడు నన్దలంపునన్।
చిలుకలు పేచియుండ, విధిచే ఫలముల్ఫలియించె; మాఁగ, లో।
పలఁ గనవద్యో దూదియే; ప్రవాతము ప్రుచ్చిలె నత్తె యద్దియున్॥ ౫౨॥

శా॥ ఎందేఁ జందనచంపకాది వనములున్నంతంబులౌ; వేణులే।
పండ; న్గోకిలకేకిహంసలకు హింస్యత్వంబు, రమ్యత్వమున్।
బొందు న్నాకము; లమ్ము హస్తికి ఖరమ్మం, గమ్మ కర్పూరమున్।
జెందు న్భత్తికి నెత్తుకెత్తు, గుణరాశి న్నొక్క డాదేశమున్॥ ౫౩॥

॥ సలిలంబల్పమె బాః; లాగకేవ గాసారంబు; నీవంబు ము।
క్కలుసేయ న్మడు,వించు చల్లతెలినీ గ్గంగానదీ రత్నమున్।
జలజాతాక్షుని పాదతీర్థము; మహాశ్చారాతి నీచాబ్ధి యెం।
గిలి నీర్మానికి, గాన, మానిపులుఁ గొక్కెమబ్బు నీర్గోరెడున్॥ ౫౪॥

మ॥ చదలంటంబొడవైన ప్రూఁకులకు నే సార్థక్యమౌ, నెవ్వరు దు।
బ్బెదధన్యంబు నదీతటస్థము; రయప్రేంఖత్తరంగంబులన్।
కలన్బట్టు మునుంగు మర్త్యులకు నావట్టిచ్చి తేల్తుః న్మ్రుం।
గున్నన్నటి వారితోనను చెద న్గోయు న్పరార్థత్వమున్॥ ౫౫॥

, మిన్నయగుగందము నన్నొగదొందు గేడఁగన్।
యని క్రన్నన లోఁబడి, గ్రుడ్డియైపొడెన్।
గలులు, చెప్పడియచ్చట నిల్వ, నెందు నేఁ।
జాలద; యోచెలి యేమిచెప్పెదన్॥ ౫౬॥

చ॥ తలఁప ముహూర్తబంధనము, తత్క్షత, మా కుశఘట్టనంబు, మూ।
ఫులపయి నెక్కి తట్టుకొద, పొందుట చేశముగాని దేశముల్;।
తలఁచెద నేనుగర్గె వగ తద్దయు, యూథము సింహభీషితా।
కులభయశీల బాల మెటుకుంజను, నెవ్వఁ జేరునంచెదన్॥ ౫౭॥

మ॥ వనపాలుండవివేకి, నేల తడి సర్వంబాఱె, దిక్చక్రమె।
ల్లను వాత్యల్గలఁగించె; నెండ పిడుగుల్చల్లుఁ బ్రచండంబు; చా।
టును గృత్స్నంబిటు చంపకంబునకు గిట్టన్హేతు; వైనన్విరిం।
చనుఁ డొందుండియొ జీవనప్రదునినున్ సాక్షాత్కరించెన్ఘనా॥ ౫౮।

ఉ॥ ఆమని కాది, దేని సొబగౌ పువుగుత్తుల మంజు గుంజిత।
శ్రీమహితోత్సవంబులు భజించితి వేయెడ భృంగ; యిప్పుడా।
మామిడి నెండ మర్దశచు, మానితివేన్విషయం బెవండగున్।
భూమిని నీచునీకొరుఁడు; పోలవ, యేగుణము ల్కృతజ్ఞతన్॥ ౫౯॥

మ॥ అతిసాంద్రంబగు నీవనంబున మదాంధాక్షా గజగ్రామణీ,
మతిలే, కుండకు మేపమేనియుఁ దలంపంబోకు మోరీ చెలీ।
క్షితిభృత్కందరమందు నిందు నిమరించె న్వాఁడిగోళ్ళ న్మహా।
న్నత పాషాణముల న్గజమ్ములని యంతన్జిమ్ము సింగమ్మిదే॥ ౬౦॥

మ॥ మది భ్రాంతింగొను దిగ్గజంబులు భ్రమిన్మంథాద్రియం, చేది ము।
త్పదలీలం దిరుగంగ నెందును జలత్కల్లోల కోలాహలం।
బొదవం దుంగ తిమింగిలమ్ము కబలమ్ముక్కండుగా మ్రింగుమీ।
నదియెందున్విహరించు రాఘవము లీలామర్షముక్తాబ్ధియై॥ ౬౧॥

మ॥ అమలంబౌ జలమందుఁబుట్టు; వనితాస్య స్పర్ధి సౌందర్య; మా।
కమలాత్యాప్త కరంబునన్వసతి, నీగంధంబు గీర్వాణహృ।
త్కమనీయంబు; సతుస్త్రభాగ్యము మహాకవ్యుక్తికి; న్గాముబా।
ణమువుప్పద్మ మ; మెత్తువే న్మధుపము న్గావింతుమే వాదముల్॥ ౬౨॥

ఉ॥ వేసఁగియెండ నెండ నతివేగమె నే, వడఁ బాఁకు పాన్థులన్।
గాసి దొలంగఁ గావ నికఁ గల్గు నెపం డని సంతతాధ్వులన్।
జేసి దినమ్ము దేని మెఱుఁగుకొమ్ము; దరిందరిం గొలంకదే।
వాసిగనుం జిరమ్ము మ, వార్ధుల జన్మము లీల వ్యర్థముల్॥

మ॥ సురలోకమ్మునకున్ శిరోమణి; సుపక్షోణీజపత్రంబు
చ్ఛ్యరవిందాక్ష్య మరాధిపల్సలుపు పుణ్యశ్రేణి పా

వరయన్నం దన మానిజంబె, విధి నిత్యంబు న్బుధుల్వేడ కాం।
డురిదే; ఖాండవరంగ తాండవ పటిష్ఠం డగ్నిదూరుండగుక్॥ ౧౪॥

మ॥ కనకింతేఁ గృప నమ్మువారి యసుఱుల్ హైకొందునాక్కఁడ నే।
ననిపెన్కం బరితాపమొ దకు మియోవ్యాధా మహీంభృన్నికే।
తనబృందమ్ములఁ బుణ్యభూముల భవత్తత్తుల్య లవ్యక్త చిం।
తనులై సాధువృథావిరోధులు కననాౄరెంద జెందెందుఁట్॥ ౧౫॥

క॥ నీపత్రపుష్పఫలము లి।చ్చే పనికినాౄవు తమ్ము, యేయెడముండల్।
చూపట్టు; నిన్నుఁగొలుప।జేపట్టిన నేమిఁ తత్క్మి చేకుఱుమాకుక్॥ ౧౬॥

క॥ మ్రూఁకులగుమి జిగియడఁచుక్,। లోకమున బీడసేయు లోకులకెల్లక్;।
జెకొంటి వేమిగుణమున;। వాకోను పెనుమంచు కామవైరిశ్వశురా॥ ౧౭॥

చ॥ అలయక శారదాపుర మహావిభవాతిశయంబుదోఁచు ధీ।
రులయెడ విద్దెయింటి చెదరల్లనుఁ బ్రామి హరించు పామరుల్।
చెలఁగినఁ జిల్వలం బులుఁగుఁజన్న, లిభంబుఁగుం దెలు, ల్మృగేం।
ద్రుల శునకంబులు,న్దలలఁ ద్రొక్కవెచుల్కన నేఁడొ యెల్లియో॥ ౧౮॥

క॥ భృంగపదమ్మిడి పరిమళ।ముంగన నితరప్రసంగముం గడుదూర।
మ్ముంగావించు లవంగము।నం గడు ధన్యమ్మ వొందు నననఁదలఁపనిచో౯॥ ౧౯॥

ఉ॥ జానకియాడుచుక్, శశకశాబకము న్గనికాన, సాధ్వసా।
ధీనతఁజేరు రామనరదేవు భుజాంతర దుర్గమేమె, యూ।
చాన, యయోదశానన వశమ్మున నాగటిపంటిరక్కసల్।
మానకచుట్టుకోనాడలు మాౄన్పడియేమొ యవస్థఁబూనెడిక్॥ ౨౦॥

॥ భయద దవపావకజ్వాల పాళి,మాఁడి,। వీడఁదీవలు తరువులు వాడఁబాఱ,।
నూపయోధర గిరిశిఖరోత్కరమునఁ। జేసెదబ్బార; మహహా నీ శ్రీమదంబు॥ ౨౧॥

మ॥ తరురాజా, మొదలెంతొ లావు దృఢబంధమ్ము; న్గొమలున్నాయు బం।
ధురముల్; వాసము శైలదుర్గమున; నెందున్నీకడల్లేవు; సం।
జ్వరమా నాకిటు లించుకంత మదిలోభావింప, దావాగ్ని నీ।
రుఱు డొక్కఁడు తిండికాఁడు నినుమ్రింగ న్మంటలంబుట్టునో॥ ౨౨॥

కొనరు చిత్త।
ముదావహమ్ముగు నెయ్య।
నులకు।
ంతి కార్యమొనర్చు౯॥ ౨౩॥

[సశేషము]

అకుండి-వ్యాసమూర్తిశాస్త్రి.

శాసనములు. (౮-పుట శేషము.)

ఈశాసనపు అక్షరములు తక్కిన శాసనములోని యక్షరములవలెగాక స్పష్టముగాను, ఇంచుమించుగా నిప్పుడు వ్యవహారములో నుండు నక్షరములను పోలినవిగాను ఉండుటచేత నీశాసనము మిక్కిలి ప్రాచీనము కాదని తోచును. ఇందులో తప్పులు చాలనున్నవి.

ఈశాసనము సమీపములోనే బట్టబయట నాలుగయిదు పెద్దశాసనములు తెలుఁగు లిపితో వ్రాయఁబడి యున్నవి కాని బహుకాలమునుండి యెండకు నెండి వానకు తడియుటచేత అక్షరములు స్పష్టముగా తెలియవు. పసరు మొదలయినవి రాసి యొకటిరెండుదినములు పనిచేసినపక్షమున స్పష్టపడును. ఈప్రదేశములో నొక్కశాసనము మాత్రమె యున్నదని స్యూయలుగారువ్రాసినది సరికాదు.

౫-౧౦ శాసనములు అనంతపురముజిల్లా తాడిపత్రితాలూకాలోని తాడిపత్రిలో శ్రీ రామేశ్వరుని యాలయములో నున్నవి తాడిపత్రి పినాకిని నదియొడ్డున నున్నది. పూర్వము కర్నాటరాజ్యములోని గుత్తిమండలములో చేరియున్నది. ఇక్కడ పరశురామునిచేఁ బ్రతిష్ఠింపఁబడిన రామేశ్వరుని యాలయమును, చింతలరాయుని యాలయమను విష్ణ్వాలయమును కలవు. ఈ రెండు ఆలయములలోను మిక్కిలి విచిత్రములయిన శిల్పపనులు కలవు. రామేశ్వరుని యాలయములో పశ్చిమగోపురమునొద్ద నాలుగుశాసనములును, ప్రాకారములోపల పశ్చిమోత్తరపు మూలను జమ్మిచెట్టుక్రింద విడిరాళ్ళమీద సుమారు పది శాసనములు నున్నవి. ఇక్కడ మూడుశాసనములుమాత్ర మున్నవని స్యూయలుగారు చెప్పినది సరికాదు.

ఇప్పుడు ప్రచురింపఁబడు శాసనములలో ౫వది ప్రాచీనము. దీనినిబట్టి శాలివాహన శకము ౧౪౩౧వ సంవత్సరమునకు సరియయిన శుక్ల సంవత్సరములో శ్రీ వీరనృసింహరాయలు కర్నాటరాజ్యమును పాలించుచుండినట్లును ఆసంవత్సర వైశాఖ శుక్ల ౧౫ ల నాఁడు గుత్తిమండలమునకు నాయకుఁడయిన సాళువతిమ్మయ్యగారు నెలదలపాడు అను గ్రామమునకు వీరనరసింహపురమని ప్రతినామము పెట్టి తాడిపత్రి రామేశ్వరునికి సమర్పించినట్లును కనఁబడుచున్నది. నెలదలపాడు గ్రామ మిప్పుడున్నదిగాని స్వామికి జరుగుటలేదు. ఈ శాసనములో నా
వీరనరసింహరాయలు కృష్ణదేవరాయల తండ్రి ఈయన శాలివాహన
సంవత్సరమునకు సరియయిన క్రీస్తుశకము ౧౫౦౯వ సంవత్స
చేసి ఆసంవత్సరములో కాలము చేసినట్లును పిదప కృష్ణదే
వచ్చినట్లును మరికొన్ని శాసనములవలన కనఁబడుచు
చెప్పఁబడిన జమ్మిచెట్టుక్రింద నున్నది. మొద

చంద్రుఁడు వీని విగ్రహములు కలవు. ఆరవ శాసనమువలన శాలివాహన శకము ౧౪౩౫ (క్రీస్తుశకము ౧౫౧౩)వ సంవత్సరమున కృష్ణదేవరాయలు రాజ్యము చేసినట్లు తెలియును. ఇదియు జమ్మిచెట్టుక్రిందనె యున్నది.

ఏడవ శాసనములో శాలివాహనశకము ౧౪౫౭ (క్రీస్తుశకము ౧౫౩౫)వ సంవత్సరములో అచ్యుతదేవరాయలు విజయనగరములో రాజ్యము చేయుచున్నట్లును ఆసంవత్సర చైత్రశు ౧౫ లనాఁడు చంద్రగ్రహణకాలమందు గుత్తిమండలమునకు నాయకుఁడయిన అనివారణసింహరావు సింగరయ్యంగారు తాడిపత్రి రామేశ్వరునికి భూదానము చేసినట్లును తెలియుచున్నది అచ్యుతదేవరాయలు కృష్ణదేవరాయల యనంతరము రాజ్యము చేసెను. దీనిమీఁదకూడ సూర్యుఁడు, చంద్రుఁడు, లింగము, నంది వీని విగ్రహము లున్నవి. జమ్మిచెట్టుక్రిందనున్నది.

౮-౯ శాసనములవలన శాలివాహనశకము ౧౪౬౨ (క్రీస్తుశకము ౧౫౪౦) సంవత్సరమున అచ్యుతదేవరాయలు రాజ్యము చేయుచుండినట్లును, ౧౦వ శాసనము వలన శాలివాహనశకము ౧౪౬౬ (క్రీస్తుశకము ౧౫౪౪) సంవత్సరములో సదాశివ రాయలు రాజ్యము చేయుచుండినట్లును కనఁబడుచున్నది. ఈమూఁడుశాసనములు రామేశ్వరుని ఆలయము పడమటిగోపురముక్రింద నున్నవి. వీనిలోకొన్నిభాగములు స్పష్టముగా తెలియలేదు.

(1)

విశ్వంభరో ష్యాద్యూభదారః। కేలిపల్వలితాంబుధిః విశ్వంభరా భవత్యాపి। మేనోద్వాహ మవాప్యభూః॥ భవతాం భవతాంనాగః। శాంకరిః శంకరోస్వహం। గానేన సురభిస్వస్య। దానేన సురభిశ్చయః॥ శిరోరత్నం శంభోః శశిధర కిశోరం లయతా । దలంకారేగౌర్యా ముకురతిరతే టీపతిచయః । బిసాంకూరభ్రాంత్యా గగనతటినీ హంసపటలీ । ముహుశ్చంచూఘుర్షా ద్విమల స్తైజితఇవ॥ అస్తిస్వస్తి మదాద్యమిద్వరంభుజామంభోజనాభం మహ స్తనాభికమలాద్భూత్రిజగతాం నిర్మాణకర్మక్షమః। ముఖ్యేవిశ్వసృజాం చిరంతనగిరాం విశ్రామ ఘంటాపద స్తస్యాసన్ముఖ సత్రిపదతో వర్ణాః క్రమేణోదితాః॥ పుంసస్తస్య పురాతనస్య చరణాంభో ంకులం। స్వల్పాచార విధానతోపివిమలం శుద్ధస్వభావాదిదం। ఆసీత్కుంచ త్తయః ప్రాయేణ యత్రోదితా। స్తేజఃశౌర్య వదాన్యతా ప్రభృతిభి ॥ తత్రపంటకులంనామ ప్రసూతంబహుశాఖిని । తరాదివ ల్వలం । తత్రాసీద్వేమభూపాలః కులే విబుధరంజకః। గోన్నద్భవాకరే॥ శ్రీమా న్వేమమహీపతి స్సవిదధే

పాతాలగంగాతటే శ్రీశైలే జగన్నోబ్బగండబిరుద స్సోపానవీథింశుభాం। యాసా
దీవ్యతి దివ్యసీమనగరారోహాద్యతానాంనృణాం నిశ్రేణీః పరికల్పితేవ నితారా
మాబ్రహ్మకల్పస్థిరా॥ యస్మిన్నిస్సీమ భూదానఖ్యాతి సౌభాగ్యశాలిని। ద్విజైర్న
బహుమన్యంతే బలిభార్గవభార్గవాః॥ అనపోత ప్రభుస్తస్మా దజాయతభుజాయతః।
మహాసేనో మహాదేవా దివారాతి కులాంతకః॥ అనపోత మహీపతౌ ధరిత్రీం పరితో
బిభ్రతి పన్నగేంద్రముఖ్యాః। చిరముచ్ఛ్వసితా లఘూకృతేస్వే భరణే జీవనమస్య
సంస్తువంతి॥ తస్యానుజ స్సుజనోస్తి వసంతరాయో వీరాన్న వేమనృపతిత్పురికా
సహాయః। యస్మిన్ మహీమవతి సార్థమభూచ్చిరాయ నామావనౌ సుమనసాం
బహుళో వదాన్యే॥ హేమాద్రి దాననిరతే యస్మిన్నన వేమభూపతౌ ముదితాన్।
అవలోక్య భూమిదేవాన్ దేవాస్స్పృహయంతి భూమివాసాయ॥ యస్మిన్ కిరతి వసంతే
దిశిదిశి కామోత్సవేషు కర్పూరం। అధివాసిత పరిధానానుభవన్తో భూచ్చిరాయ
గిరిశోపి॥ కుమారగిరిభూపో భూ దనపోతవిభోస్సుతః। జయంతో వాసవస్యేవ ప్ర
ద్యుమ్న ఇవశార్జ్గిణః॥ కొండవీడురి తిఖ్యాతే పురేస్థిత్వా కులాగతే। కుమార
గిరిభూపోయం చిరంభూమి మపాలయత్॥ తులాపురుషరత్నస్య శ్రీకుమారగిరేః కుతః।
తులాపురుషముఖ్యాని మహాదానాని యోతనోత్॥ ఆసీదమాత్యరత్నం కాటయవేమ
ప్రభుస్తస్య। అతిసురగురుభార్గవమతిరతి భార్గవవిజయ విజయవిఖ్యాతిః॥ సింహాసనే
నిధాయాసౌ కుమారగిరిభూవరం। అతేజయన్మహాతేజా శ్రీకృష్ణ ఇవ ధర్మజం॥ కుమార
గిరిభూనాథో యస్మై విక్రమతోషితః। ప్రాదాత్ ప్రాచీంభువం రాజమహేంద్రనగ
ముఖ్యాం॥ సప్తాకాటమహీభుజో గుణగణోదాగస్య మారప్రభోః। పౌత్రః
వేమ భూమిరమణః శ్రీవేమపృథ్వీపతేః। దౌహిత్రః పునరన్న పోతనృపతే
చూడామణే ర్జామాతా జయతి క్షితిం చిరమవన్ దొడ్డాంబికానందనః॥
వేమకటాక్షే ప్రభవతి సదయేచ నిర్దయేచ తదా। గజపతిముఖ నృపతీనాం
ముక్తాతపత్రతా భవతి॥ భూపాలాన్నమయన్ ప్రజాన్నియమన్ కాంతాజనం
యన్ భూదేవా న్రమయన్నరిన్విరమయన్ మిత్రాణి విశ్రామయన్।
భ్రీమయన్నఘూన్ నిశమయన్ ధర్మం సమాయామయన్ సోయం వేమ
ర్విజయతే కాటావనీశాత్మజః॥ ఆభూత్కాటయవేమస్య జాయా వ
అశేషగుణసంపూర్ణా పాతివ్రత్యధురంధరా॥ రాజ ద్రాజమహే
గోదావరీతీరగం మార్కండేయ శివాలయంపతిహితా మ
శుద్ధసువర్ణరత్నఖచితం బ్రహ్మప్రతిష్ఠాస్తదా సత్రాణా

న్తటాకానపి॥ శ్రీశాకేగుణరామవిశ్వ గణితే కార్తిక్య హేబ్దేఖరే ప్రాదాత్కాకట యవేమయస్యవనితా మల్లాంబికానామతః॥ గ్రామం మల్లవరం నృసింహవిదుషే కాణ్వాదిజాయాదద రాదా చంద్రార్క మదర్కాలాలసమతే స్సైశ్వర్యభోగాష్టకం॥ కోనదేశేగ్రహారోయం భాతిమల్లవరాభిదః। తీరేచ వృద్ధగౌతమ్యాః పుణ్యే ముక్తీశ్వరాంతికే॥ అప్పయార్యస్య పౌత్రోనృసింహః కాశ్యపాన్వయః। అన్నదాన పరోనిత్య మహాబల తనూభవః॥ యథావిభాగ మంత్రాంశాన్ విధాయజ్ఞాతిభిస్సహ। అధీతకాణ్వశాఖాద్వా భుక్తేదన్వ్య యథాసుఖం॥

ఊరిపొలిమేరసీమలు.

తూర్పున॥ తోత్తరమూండి పొలిమేరపుంత బత్తుల ముప్పదిదొంట మామిళ్ళు మోటలు గారబోయి మల్లాయమ్మగారి కొమరగిరిపురపు పొలిమేర పుంత మోచెను.

దక్షిణాన॥ ఆకొమరగిరిపురపు పొలిమేరవుండే వృద్ధగౌతమి మోచెను.

పడమటను॥ వృద్ధగౌతమి.

ఉత్తరానను॥ విద్యారణ్యతీర్థమని వృద్ధగౌతమిలోని గుమిమోటలుగావచ్చిన తోత్తరమూండి పొలిమేరపుంత బత్తులముప్పది తోటమామిళ్ళు మోచెను.

పాలనసుకృతస్య చాపహరణదోషస్యచ ప్రకాశనాయకేచన పురాత శ్లోకాలిఖ్యంతే॥

దానపాలనయోర్మధ్యే దానాత్ శ్రేయోనుపాలనం। దానాత్స్వర్గమవాప్నోతి పాలనాదచ్యుతంపదం॥ శత్రుణాపికృతోధర్మః పాలనీయః ప్రయత్నతః। శత్రు శత్రుస్స్యాద్ధర్మః శత్రు ర్నకస్యచిత్॥ స్వదత్తాం పరదత్తాంవా యోహరేద రాం। షష్టివర్ష సహస్రాణి విష్ఠాయాం జాయతేక్రిమిః॥ తటాకానాంసహ స్రాశ్వమేధశతేనచ। గవాంకోటిప్రదానేన భూమిహర్తా నశుద్ధ్యతి॥ నవిషం త్యాహు ర్బ్రహ్మస్వం విషముచ్యతే। విషమేకాకినంహంతి బ్రహ్మస్వం పుత్ర ం॥ కించే తద్ధాత్ర్యవచనం॥ కర్తవ్యవిత్కాటయ వేమభూపః కృతాంజలిః యతే నృపాలాన్। ఏషవ్యాన్ భవద్భిః పరిపాలనీయో ధర్మోమమాయం దయ ధియాహి॥ శ్రీరామచంద్రేణాప్యేవమేవోక్తం॥ సామాన్యోయం ధర్మసేతుర్నృ కాలేకాలేపాలనీయో భవద్భిః। సర్వానేవంభావినః పార్థివేంద్రాన్ భూయో చతే రామచంద్రః॥ కృతంశ్రీవల్లభేనేదం శాసనంసద్వికాసనం। కణ్వా లక్ష్మీ శ్రీవల్లభార్యయోః॥ శ్రీపదాహూరక్షితు॥ మంగళమహాశ్రీ॥ లు. (అనియున్నది)

[సశేషము.]

జయంతి-రామయ్య.

మృచ్ఛకటికము, షష్ఠాంకము. (౭౮-పుట శేషము.)

చండ—నీవు రాజుగారి సేనాపతివి. తంత్రగోపనము నీతలపైఁ బెట్టిరి! ఇదిగో! ఎడ్లను బట్టి యాపితిని అవలోకింపుము!

వీర—నీవును రాజుగారికి నమ్మికయిచ్చిన బలపతివె! కావున నీవు నవలోకింపుము!

చంద—నేను జూచినయెడ నీవు చూచినదగునా?

వీర—నీవు చూచిన బెల్లఁజాలక రాజుగారు చూచినదేయయ్యెడు!

చంద—ఓరీ! బరువు గూడెత్తిచూపరా! (చేటుఁడట్లు చేయు)

ఆర్య—(తనలో) రక్షకభటులు నన్నిప్పుడు పరీక్షింతురుగం! నా మందభాగ్యముచే నశస్త్రుఁడఁ గూడనైతినే? కానీ!

క॥ భీమునికైవడి నెఱపెద
నామానిత బాహువిపుడు నాశస్త్రంబౌ
నేమము చంపుచుఁ జచ్చుట
నేమమె కట్లఁబడి నాగిలి చెఱలోఁజావన్?॥

అయినంగానీ! అంతసాహసమున కేమియవసరము?

చంద—(నాట్యముతో బండియెక్కి చూచెను)

ఆర్య—శరణు చొచ్చితిని!

చండ—(సంస్కృత వాక్యములతో) శరణాగతున కభయ మిచ్చితిని!

ఆర్య—క॥ శరణాగతుఁ దఱిమిననరుఁ
బొరివిజయశ్రీత్యజించుఁ బొందిడక సుహృ
ద్వరబంధులు పెడద్రోతురు
నిరతంబుపహాసములకు నిలయంబయగున్॥

చంద—ఏమీ! గోపాలదారకుఁడగు నార్యకుఁడా! డేఁగకు వెఱచిడాఁగెడు తెక్కలపక్కి పులుంగు వేఁటగాని దోసిటనె పడెనుగదా?

(ఆలోచించి) ఇతఁడ నపరాధుఁడు శరణాగతుఁడు చారుదత్తునిగారి బండియెక్కి చనువాడు. నాకుఁ బ్రాణప్రదమగు శర్విలకునిగారికి మిత్రము—అవతల రా నియోగము. ఇట్టియిక్కట్టున నెట్టనుష్ఠించిన యుక్తమౌనో?— కా గునో యదగును? మొదటనే యభయదాన మొసఁగితింగదా!

ఆ॥వె॥ బీతుగుడుచువాని వెన్నుచఱి చెడుప
రోపకారరసికుఁ డుర్విమీఁద
మిన్నుమీఁదఁ బడ్డమేయి జారినఁగాని
వెనుకఁదీయఁబోఁడు గానమునూఁది॥

(సభయముగా రిగి) చూచితినార్య(అని సగముపల్కి) కాదు! ఆర్యవసంతసేన! అయ్యో పాపము! "ఇదియుక్తముగాదు! ఇది సరిగాదు! నన్నుఁ జారుదత్తుని గారి నభిసరింపఁ జనుదానిని రాజమార్గమందిట్లు పరిభవించుట తగదు" అని చెప్పుకొనుచున్నది!

వీర—చందనకా! ఇక్కడ నాకొక్క సంశయము పుట్టుచున్నది!

చంద—ఏమని నీకు సంశయము?

వీర—తే॥గీ॥ గద్గదధ్వానంత ఘర్ఘర కంఠుఁడవయి
కంటినే నార్యననిపల్కి వెంటనె మఱి
సర్ది ప్రాణము నార్యవసంతసేనఁ
గంటినంటివి సంశయముంట యరుదె?

ఇందు నాకనుమానము గలదుసుమా!

చంద—నీ కప్రత్యయమేమిటి? మేము దాక్షిణాత్యులము. నానాభాషలవ్యక్తములు. ఖస—ఖత్తిక్కడ—ఖడట్టు—విలగ—కర్ణాట—కర్ణాప్రావరణ—దవిడ—చోల—చోణ—బర్బర—ఖేన ఖాన—ముఖ—మధుఘాత ప్రభృతులగు మ్లేచ్ఛజాతుల దేశముల వారితో నమ్యోభాష లెఱింగి పల్కరింతుము. చూచితి నార్యనో యార్యనో! శబ్దవిచార మెందులకు? స్త్రీపున్నపుంసకవ్యాఖ్యా నమప్రస్తుతము!

వీర—ఏదీనన్నుఁగూడఁ బ్రలోకింపనీ! ఇది రాజాజ్ఞ! రాజుగారు నామీఁద నమ్మకము నిల్పిరి!

చంద—అయితే! ఇక్కడికి నానమ్మకమేటు దాఁటినదా యేమి?

వీర—కాదోయి! రాజనియోగముగాదా?

చంద—(తనలో) గోపాల దారకుఁడుగారు చారుదత్తునిగారి ముసుఁగుబండి యెక్కి పాఱిపోవుచున్నారని విన్నతోడనే రాజుగారు చారుదత్తుని గారిని శాసించెదరు. ఇందుల కిపుడేమి వెరవు? (ఆలోచించి). కర్ణాట కలహప్రయోగము చేసెదనుజూడు! (పైకి) ఓరి! వీరకా! ఇదిగో నేను జందనకుఁ డంత వాఁడను బరీక్షించితినె—తిరిగి నీవు పరీక్షింప నెంచెదవు—నీవెవ్వఁడవు?

! నీవు మాత్ర మెవ్వఁడవురా!

...మానుఁడవై మాన్యమానుఁడవై నీవు నీజాతిని స్మరియింపవుగదా?

ఓరీ! నాజాతియేదిరా?

చంద— పోనీ! చెప్పను!

క॥ నేనెఱుఁగుదు నీజాతిని। గాని సుజన శీలవిభవకారణమున--నా
మానసమునందె నిలనీ!। పైనేమగు వెలగపండు పగిలినరీతిన్.

వీర—అయినను- చెప్పు! చెప్పు!

చంద—(చర్మకారజాతియని తెలుపు సైఁగను జేసెను.)

వీర—అరే! ఏమిటియిది?

చంద—క॥ తునిఁగిన జాతిపలకచేఁ। బోనరఁగ నగరింగలట్టి పురుషులకెల్లన్
ం కొనముళ్ళదార్పఁ గత్తెర। పనిగొనుకయి తోడినీవుఁ బడవాలైతే?

వీర—ఓరీ! చందనకా! నీవును మాన్యమానుఁడవై సొంతజాతిని దలఁపవుగదా?

చంద—అరే! ఏమిటా వంకచంద్రవిశుద్ధుఁడగు చందనకునిజాతికి?

వీర—ఎవరుచెప్పను?

చంద—చెప్పు! చెప్పు!

వీర—(నాట్యముతో జర్మకారుఁడనియె సన్నచేసెను.)

చంద—ఓరీ! ఏమిటిరాయిది?

వీర—అరే! విను! విను!

క॥ నీతల్లి భేరి దుర్ముఖి!। నీతండ్రియుఁ బటహరాజు- నిక్కంబుగ నీ
భ్రాతకరటకము- నీదగు। జాతి విశుద్ధ- యయితీవు సైన్యపతివిగా.

చంద—(క్రోధముతో) చందనకుఁడనగు నేను జర్మకారుఁడనా? నీవేగి ప్రవహ
ము ప్రలోకింపు!

వీర—ఓరీ! బండివాఁడా! ప్రవహణము త్రిప్పు! పరీక్ష చేయవలె!

(చేటుఁ డట్లు త్రిప్పె).

(వీరకుఁడు నాట్యముతో బండి యెక్కఁబోఁగాఁ జందనకుఁడు సాహసము
వానిం జుట్టుపట్టి యీడ్చి నేలంబడవైచి కాలందన్నుచున్నాఁడు)

వీర—ఓరీ! నేను నీకు నమ్మకలిచ్చితిని! రాజాజ్ఞ చేయుచుంటిని! అయినను సాః
సముతో నన్నిట్లు కేశగ్రహణము చేఁ బడద్రొబ్బి కాళ్ళతోఁదన్నితివి! కా
వినురా! అధికరణమధ్యను నీమీఁదఁ జతురంగ వ్యవహారము కల్పిం
వీరకుఁడను గాను జూడు!

చంద—ఓరే? అధికరణులయొద్దకుఁ గాదు రాజుగారిదగ్గర
తోసరియగు నీతోనేమి?

వీరక—సరే.— (అని నిష్క్రమించెను.)

చంద — (దిక్కులు పరికించి) ఓరీ బండివాఁడా! వెళ్ళు! పో! ఎవఁడైన నడిగినచోఁ జందనక వీరకు లిదిచూచి పరికించినదే బండిచనుచున్నదని చెప్పు! ఆర్య! వసంతసేన! ఇదె నీకానవాలొసంగెద. (అని ఖడ్గమిచ్చెను.)

ఆర్య — (ఖడ్గముం గైకొని తనలోనవ్వుకొంచు)

క॥ దొరికెను నాకును శస్త్రము। దొరఁకొచ్చెను గుడిబుజము తోడ్తో నెల్లం
బారి నను కూలఁబగు — నార్తిర! సంరక్షితుఁడనైతిఁ దిరముగ నిఁకన్.

చంద — ఆర్య!

క॥ ఇంతకు విశ్వాసంబున। సాతసమునఁ జేసినట్టి చందనుఁ దలఁతే?
ఎంతో స్నేహరసంబున। నింతలు గూర్పఁబడె లోభమే లేదుసుమీ!

ఆర్య — క॥ చందురుని వంటి శీలపుఁ। జందనకునితో యదృచ్ఛసఖ్యము గూడెన్
జందను స్మరియింపఁగలను। సుందరసిద్ధాజ్ఞ యట్లు చొప్పడు నేనిన్.

చంద — క॥ హరవిష్ణుబ్రహ్మలు దిన
కరచంద్రులు వెలిపుదీర్చి కాతురు నిన్నున్
మరి శుంభ నిశుంభులతో
నరిపక్షము గూల్చు దేవి యనుకూలించున్

(చేటుఁడు బండితో నిష్క్రమించెను.)

చంద — (తెలివైపుచూచి) ఓరీ! ఈజారెడువాని వెనువెంట నేగదా నాయనుంగుఁ జెలికాఁడు శర్విలకుఁ డుఱుకుచున్నాఁడు! కానీ! రాజప్రత్యయ కారకుఁడును బ్రధాన దండధారకుఁడు నగు వీరకునితో నాకు విరోధము వచ్చెంగదా! కనుక నిప్పుడె నేనును బుత్రభ్రాతృ పరివృతుఁడనై యీతనినె వెన్నాడి నడిచెదఁ జూడుము!

(అని నందఱు నిష్క్రమించిరి)

ఇది శ్రీమదిష్టదేవతా వరప్రసాదాసాదిత కవితా వనితాధురంధర సౌజన్య
రాపస్తంబసూత్ర పవిత్ర త్ర్యార్షేయ హారితగోత్ర సమస్తమండల తోష్టూయ
లాలాహ్వాయ త్రిలింగజ వైదికాన్వయ, కమలాకర ప్రభాకరాయమాణ
దాప్పయ్యశాస్త్రీశ్వర ద్వితీయపుత్ర సకలగురుజన సదాశీఃపాత్ర
నూదితంబగు మృచ్ఛకటికమను ప్రవహణ విపర్యాసను నాఱవ

మృ చ్ఛ క టి క ము.

సప్తమాంకము.

[ఇంతటఁ జారుదత్తుఁడును విదూషకుఁడును బ్రవేశించుచున్నారు.]

విదూ — ఓయీ! ఓయీ! ఈ పుష్పకరండక జీర్ణోద్యానపు రామణీయకమును గనుగొంటె! చూడుము!

చారు — ఓయీ వయస్యా! అది నట్లేయున్నది! కనుక నేకదా —

క॥ తావిపువు సరకులంగడి
తావులఁగల వణిజులట్లు తగు తరువులచే
సావిడిపన్నులు గోఁజం
గావాలెడు తేఁటి లెంక గమిగనుగొంటె.

విదూ — ఓయీ! చెక్కడపుఁబని లేకయు రమణీయమగు నీశిలాతలముపైఁ గూర్చుండుము వయస్యా!

చారు — (కూర్చుండి) వయస్యా! వర్ధమానకుఁ డింకనురాక తడసెనేమొ!

విదూ — ఏమోకాని, "వసంతసేనం దోడ్కొని దబదబపొమ్మ"ని వర్ధమానకునితోఁ జెప్పితిని.

చారు — అట్లయిన యెడల నేల యీజాగు?

లయగ్రాహి॥ ముందరుగు బండ్లు కడుమందముగఁ ద్రోలిరో? వడిం జెరువు వేడు
కొనుచుం దొలఁగెనేమో! పొందఱుఁగఁ బ్రాఁతయిరుసందొకఁడు
గూరిచెనా? త్రోవఁదఱిను ద్రాళ్ళు దెగి క్రిందువడెనేమో! తుందుడు
కు లెవ్వరయినం దరువుఁ దడ్డ బథమందవి తోలంచి పెడగొండిడిగ
నేమో! కొండలపు టెడ్లజత యెందువిడివడ్డవో యిదెందులకు?
వచ్చెడునో యిందులకెలీలన్!॥

(ఆర్యకుఁడుండిన బండివాఁడు ప్రవేశించె)

చేటు — భో! భో! నడువవేమే యెడ్లూ?

ఆర్య — (స్వగతము)

తే॥గీ॥ నిన్నెఱింగూరిచూడంగ నృపపురుషుల
గోలుసుతగులము మైదూఁటవలనుపడక
యడుగ కేమంచివారిదో యానమెక్కి

కాకిగూఁటిలోఁ నెదఁగెదఁ గోకిలగతి.

అహో! నగరమునుండి కడుదవ్వు పాఱివచ్చితిని! కనుక నిఁక బండిదిగి వృక్షవాటికాగృహమును బ్రవేశింతునా? అట్లయిన నయ్యో బండిమానిసి కన్నులఁబడనా? పోనీ! ఈవృక్షవాటికాగృహంబు మేలచొరవలసెదు? పూజ్యులగు శ్రీచారుదత్తుఁడుగారు శరణాగతవత్సలులని గదా వినుకలి ఆయనగారిదర్శనమును బ్రత్యక్షముగాఁ జేసికొని మఱి యేఁగఁగలను.

ఆ॥ వె॥ వ్యసనజలధిఁ దేల్చి యస్మద్విధుల సదా
సంతసింపఁగలుగు సాధువితఁడె
యిట్టిపెసకునలిగి యీశరీరము తన్మ
హాత్మ్యగుణబలమున నవయకుండె॥

చేటు— ఇదేగదా యాయుద్యానవనము. ఈవైపుగాఁ జేర్చి పోనిచ్చెదను (సమీపించి) అయ్యా! మైత్రేయా!

విదూ— ఓయీ! నీకు మేలుపలుకు నొడివెదను. వర్ధమానకునిలాగునఁ బల్కరించుచున్నాఁడు! వసంతసేనవచ్చి యుండవలెలే!

చారు— మేలు! మనకు మేలు!

విదూ— ఒరీముండకొడుకా! ఇంతయాలస్య మేలయ్యెరా!

చేటు— అయ్యా! మైత్రేయా! కోపగింపకవయ్యా! బండిపఱపు మఱపుదగిలి రాకపోకలతోఁ దడయవలసెనయ్యా!

చారు— వర్ధమానకా! బండిద్రిప్పు! చెలియా మైత్రేయా! వసంతసేనను దింపుమా!

విదూ— ఏమి యీమె రెండుకాళ్ళకు సంకెలలు గొట్టినారా! స్వయముగా దిగలేదు? (లేచి బండిముసుఁగు దెఱచి) ఓహోహో! వసంతసేన గాదయ్యోయి! వసంతసేనుఁడుగదా యీయన!

చారు— వయస్యా! చాలుఁబరిహాసము! నేయము జాగునకోర్వఁజాలదు! కావున స్వయముగానే దింపెదను జూడు! (అనుచు లేచెను.)

—(చూచి) ఆహా! ఈయనయే నాప్రవహణస్వామి! శ్రుతిరమణీయుఁడే కా
రమణీయుఁడు గూడనే! అమ్మా! బ్రతికిపోయినానుగదా!
(ఱొక్కి చూచియు) ఆహా! ఎవ్వరిది?
బాహువు మృగప్రభుపీన సమున్నతాంసుఁడుఁ
బి సమవక్షుఁడుఁ దామ్రవిలోల నేత్రుఁడుఁ
సంభవమైన మహాత్ముఁ డొంటికా

ఉరు నిగడంబులాగ నిలుచుండెనహా! చినవోవు మోముతో!

కాని—తమ రెవ్వరు?

ఆర్య—శరణుచొచ్చితిని. గోపాలజాతివాఁడను. ఆర్యకుఁడని నన్నందురు.

చారు—ఏమీ! గొల్లపల్లెనుండి వెల్లగించితెచ్చి పాలకరాజు చెఱలోఁ గూల్చిన వాఁడవా?

ఆర్య—కాకేమండీ?

చారు—క॥ దైవవశంబునఁ గనులకు
నీవగఁ బడఁగల్గెనిందు నిక్కంబునకున్
సేవిడుతుఁ బ్రాణములుగా
నీవడలను శరణుసొచ్చు నినునమ్మవయా!

(ఆర్యకుఁడు హర్షము నిరూపించెడు)

చారు—వర్ధమానకా! ఈయన కాలిసంకెల యూడ్చుమా!

చేటు—తమయాజ్ఞ కడ్డమా! (అట్లు చేసి) గొలుసులు విడగొట్టినానండి!

ఆర్య—స్నేహమయములగు లాఁతివి దృఢతరములు గూర్పంబడెంగదా!

విదూ—ఈయన ముక్తుఁడయినాఁడుగాని గొలుసు దగిలింపవయ్యా! మనము పోదముగాని

చారు—ఛీ- ఛీ- పాపము.

ఆర్య—సఖీ-చారుదత్తుఁడా! ప్రణయముచే మీప్రవహణమెక్కితిని క్షమియింపఁదగును.

చారు—తమవంటివారికి నాచోటఁ బ్రణయము స్వయంగృహీతమయినందుచే నేనలంకృతుఁడఁ గాఁదలంచుకొనుచున్నవాఁడను.

ఆర్య—తమ యభ్యనుజ్ఞయేని పనివినఁదలఁచెదను.

చారు—దయచేయుఁడి.

ఆర్య—కానిండి దిగియెదను.

చారు—సఖీ! దిగవలదు. క్రొత్తగ గొలుసు లూడినకతన మీకాళ్ళు తొడి కలవు. సులభపురుష సంచారముగల యీ ప్రదేశమునందుఁ బ్ర విశ్వాసమును బుట్టింపఁగలదు. కనుక బండిలోనె చనవలయును

ఆర్య—తమమాట తీసివేయ నెట్లు?

చారు—ఉ॥ బందులఁగూడు సేమమున—

ఆర్య— బాంధవ

చారు— డెందమ్ములోన నన్ను నెప్రు డేశనుకొమ్మి—

ఆర్య— నిజాత్మ మట్టునే!

చారు— నిండెరువంటుఁ గాతురు స్వనీతినమర్త్యులు—

ఆర్య— గాచితివె నన్—

చారు—ముందటి నీమభాగ్యముల ముప్పతె—

ఆర్య— దానికి హేతుపీవెగా.

చారు— పాలకుఁడను యతోన్నద్యతుఁడై మహారక్ష కట్టడచేసియున్నాఁడు కాఁబట్టి శీఘ్రిబ నీవ్రాణనిఁబాడవలయును.

ఆర్య—పోయివచ్చెదను. (అని వెళ్ళును)

చారు—ఉ॥ క్ష్మాపవరాజప్రియ విటులు సాహసవృత్తిని జల్పినారమిం
కీపెడ నిల్వఁగాను క్షణమేని ప్రశస్తముగాదు మిత్రమా!
దాఁపు పురాణకూపమున దాఁపుము సంకెలః చారదృష్టిపై
భూపతు లారయంగలరు పోఁడిమిఁజాటున వృత్తమంతయున్.

(ఎడమకన్నదురుట కనుపతించి) సఖా! మైత్రేయా! వసంతసేన నెప్పుడు చూతునా యనిపించుచున్నదోయి! చూడుము.

క॥ వామాక్షిస్పందనమునఁ। గామినిని గనుంగొనమి నకారణభీతం
బై మేను గగుర్పొడఁగని। జామోదము దక్కి హృదయ మవసెడు వ్యథచే.

కనుక నిరువుర మరిగెదము రావోయి! (నడిచి) ఏమియిది? అభ్యుదయసూచకముగాని శ్రమణకదర్శనరూపదుర్నిమిత్తమెదురుగావచ్చినది. (విచారించి) పోనీ! ఈయయ్య నీదారిని రానీ. మనమీదారినె వెలువడియెదము.

(అని యందఱును నిష్క్రమించిరి.)

ఇది శ్రీ[illegible]ష్టదేవతా వరప్రసాదాసాదిత కవితా వనితాధురంధర సౌజన్య బంధు రాపస్తంబసూత్ర పవిత్ర త్ర్యార్షేయ హారితగోత్ర సమస్తమండల తోష్టూయ న వావిలాలాహ్వయ త్రిలింగజ వైదికాన్వయ కమలాకర ప్రభాకరాయమాణ శ్రీ పదాప్పయ్యశాస్త్రీశ్వర ద్వితీయపుత్ర సకలగురుజన సదాశీఃపాత్ర శ్రీచే ననూదితంబగు మృచ్ఛకటికమున ఆర్యకాపహరణమనియెడి

[సశేషము.]

వా. వాసుదేవశాస్త్రి.

ధర్మవతీవిలాసము. (౮౦-పుట శేషము)

బా॥—శాస్త్రిలుగారూ! కూర్చోవడమునకేమిగాని పోలిసెట్టి కెల్లరి మహా మెక్కువగావున్నది. వాడిపత్రం తిప్పిరాయాల్నట. ఆరాయడంలో అసలు వడ్డీలు కలిపివేయాల్నట. లేకపోతే వాడిబాకీ అంతాఅయినా యిచ్చివేయాల్నట.

రా॥శా—అప్పును వాక్కి యెలాగో బతిమాలుకోవలెను.

బా॥—బతిమాలడంతో కుదరదండోయి. మిమ్మల్ని—

రా॥శా—సరేదానికేమండీ. రండి మనముఅలాఅలా వెళ్ళొత్తాంరండి. (అని చేయిపట్టుకొని వీధిలోనికి తీసికొనిపోయెను.)

రా॥అ—(తనమనసులో) ఈయనను, ఏమో కఠినోక్తులు పలుకుమనిచెప్పి పోలిసెట్టి బాపిరాజును పంపియుండును. గనుకనే యీాయన ఆమాటలు వెలికిచెప్పనీయక చేయిపట్టుకొని పైకితీసికొనిపోయెను. ఈయనకు ఈఋణములుండుట

ముపయోగమే. ధర్మవతిని నాకుమాకునికివ్వనియెడల మాచలమయ్యన్న

ఈ ప్రకాశమునచెయ్యకుండ చేయవచ్చును. వీనికి ఋణబాధలు విశేష

మొదలయిన పెంటలు నూచలమయ్యన్నదగ్గర సెట్టికైనా క్షణములో

ఎందుకు. వీరియ్యకపోవురా? (ప్రకాశముగా) కోకిలక్కా. మాబావ

కాబోలును. ఊరకున్నాను.

కో—ఎందుకిష్టంలేదురా. ఆయనయెప్పుడూ అలాగే ఝా

మాటాడుతారు. అదంతా నీకెందుకు? మీవాడికి ముఖ్యంగా నా

అని యిట్లన్నయు జెల్లెలును వివాహములు సిద్ధములయినవ

అందుకు తగినమాటలాడుచు ప్రొద్దుపుచ్చిరి. ధర్మవతి యిది

గాన తనమనమున సెట్టివానికిచ్చెదమను పలుకులు ములుకుల

చెంది కందికుంది యిందుకుపాయము భగవంతుడం జెం

కొనెను. రాత్రి భోజనములు జరుగుచున్నప్పుడును వివా

చుండెను. రామమూర్తిశాస్త్రిలుగారు రామావధాన

లెస్సగా నెరిగినవారుగనుక తనకొమార్తెసెట్టి నీచునకి

వారైనను, ఇయ్యనని చెప్పినయెడల, ఈ అవధాన

పెండ్లికి విఘ్నము కలుగజేయునని అప్పటికి మాత్ర

వారనుకొనుమాటలకూరుకుండుటజూచి ధర్మవతి

మూడవ ప్రకరణము.

ఇట్లా రాత్రియందరును వారివారిశయ్యలపై బరుండి నిద్రపోయిరి. ధర్మవతికి మాత్రము నిద్రపట్టినది కాదు. అట్టి సమయమున నిట్లని భగవంతుని ధ్యానము చేయు చుండెను—"ఓ భగవంతుడా! నీకు వందనము చేయుచున్నాను. నామనంబెప్పుడు ధర్మమార్గమున బ్రవర్తింపజేయుము. అన్యాయమునుండియు అనృతము నుండియు తొలగింపుము. భూతదయయు సంతుష్టియు గలిగించి అన్నవస్త్రములకు మాత్రము లోపము రాకుండునట్లును కలిగినంతమట్టుకు బీదలకు తోడ్పడుటయను భాగ్యము లభించునట్లును నాకనుగ్రహింపుము. ఈనిత్యప్రార్థనగాక నేను మరియొక క్రొత్త మనవి చేయవలసియున్నది. నీకటాక్షమువలన నాకు కలిగిన విద్య, బుద్ధి, వివేకము, భక్తి, సత్యవాక్యత మొదలగు గుణములకనుకూలముగ నాయీగుణము లింతకంటె
వరుని నాకనుగ్రహింపుము. లేనియెడల, ఈ సుగుణసంపద వ్యర్థము
గుణములను ప్రసాదించిన గౌరవమును పొందజాలవు. ఈ రోజున
నాతల్లి యాలోచించిన కార్యమును ముందుగా జెడగొట్టుము" అని
నీశ్వరధ్యానము జేయుచు కలతనిద్రయందు పెండ్లి చూచినట్టును
చ్చి తన్ను పెండ్లిపీటమీదికి లాగినట్లును అప్పుడు తనయిష్టదైవము
యొక మంచివరునకిచ్చి వివాహము చేయుచున్నట్టును స్వప్నములు
. రెండుగడియలరాత్రియున్నదనగా లేచి రామావధానులు తన
ని చెల్లెలితో జెప్పి వారిద్దరు కొంచెముదూరము పది యడుగు
కుమారునికి తగినభార్య దొరకెననుసంతోషము చే పరవశు
ు చేయకయే బయలుదేరి స్వగ్రామమునకు బోయెను.
ికాలకృత్యములు నెరవేర్చి యెప్పటియట్ల అరుగుపైని
క్కిన విద్యార్థులునువచ్చి తన్నుం బరివేష్టింప వారి వారి
ధర్మవతి యెప్పటియట్ల వచ్చి కూర్చుండెనుగాని తన
చు పాఠము వినుచున్నదానివలెనుండెను. ఇదిఅంతయు

ఏమి యీరోజున నీలాగున్నావు?
రిలోనికిబోయెను.)
రు మాత్రము ఏమోయని యూహించి యూర

కోకి—అమ్మా. ధర్మా. గమ్మా. మీనాయనగారికి పార్థివమునకక్షింత లేరవలెను. వంటకు ప్రొద్దెక్కుతూంది. నేనొక్కర్తెనూ ఏరితే తెమలను.

ధర్మవతివచ్చి కూర్చుండియేరుచుండెను. కొంతసేపు ఏరినతరువాత.

కో—ఏమే. యీలాగున్నావు కొత్తపెళ్ళికూతురులాగు బుఱ్ఱవంచుకుని.

ధ—(ఊరకుండెను)

కో—అత్తవారింటికి వెళ్ళిపోవాలని బెంగెట్టుకున్నావా?

అని తలయెత్తిచూచి కన్నులంబు నీరుగారుచు ముఖముచిన్నబోయి యుండుట జూచి చప్పున గ్రుచ్చియెత్తి యక్కునజేర్చి తలపైనిదువ్వి చెక్కిలిముద్దిడి చుబుకము పుడికిలాలించి యిట్లుండుటకు కారణమేమని యడిగెను. అప్పటికిని పలుకక యూరకున్న పిల్లనుజూచి అనేకవిధముల బోధించియడుగగా ధర్మవతి యెట్టకేలకు మృదుమధురోక్తుల మెల్లన నిట్లనియె.

ధ—అమ్మా! నన్ను రామావధానులుగారి కుమారుని కిస్తామని నిన్న ననుకుంచున్నారు. వాడుమహామూర్ఖుడనీ చదువులేని మొద్దుఅనీ తల్లికి తండ్రికిలొంగడు అనీ ఎప్పుడుజూచినా పేకముక్కలాడడంతప్ప వివేకమన్నమాట లేదనీ మనము వింటూనేవున్నాము. వాడు గ్రామములో యెక్కడాకనబడకపోతే రెండురోజులు వెతుక్కొనివెతుక్కొని ఎక్కడో భంగుదాగి పడివున్నవానినిజూచి యింటికితెచ్చినారని యిదివరలో నీవేకదా చెప్పినావు. నన్నటువంటివాడికియ్యక చదువుకొన్న వివేకికిస్తే సంతోషిస్తాను.

కో—ఆహా! నీకింతలేసి మాటలుకూడా వచ్చునా? (అని ధర్మవతిని దబ్బున క్రిందికిద్రోచి) భాగానేవుంది. మేమేలాటివాడికిచ్చినా వాడే దేవుడనుకొని పతిభక్తితో వుండడం ఆడవాళ్ళధర్మం. నువ్వు చదువుకున్న ఫలంవెంటనే కలిగింది. రేపటినుంచి చదివితివా చితకబాదుస్తాను చూడు నీమనసొచ్చినవాడు కావాలెనేమినీకు? వాడైనా ముసిలివాడుగాడు. ఎఱ్ఱగా బుఱ్ఱగా చక్కగా ఎంతోబాగున్నాడు. అదిగాక రామావధానులునాకు సాక్షాత్తుపెత్తండ్రికొడుకు. నేను వాడికియ్యక మానుతానా? వూరుకో వూరుకో. యిలాగంటి మాటలుయెవరైనావింటే నవ్వుతాసిగ్గైనా లేదు.

ధ—మారుమాటాడకలేచి గదిలోనికిబోయి మంచముపైని శ
చింతింపదొణంగె. హాదైవమా! నిన్నుజేయుప్రార్థన నిరర్థకమై
మాలిన మూర్ఖురాలయిన నాతల్లిఅనే యమదూతద్వారా ఆ
కొప్పగించి ఆకాపురమను నరకములో త్రోయడానికి

ఆరుక్మిణీదేవి, సీతాదేవి, దమయంతి, సుభద్ర మొదలుగునవారు తమకు తగిన వరులనుబొంది సుఖించడానికెట్టినోములు నోచినారో. రాజులకువలె స్వయంవరము బ్రాహ్మణులలోకూడా లేకపోవడానికి కారణమేమో! నేనునిగ్గువిడిచి మాయమ్మతో నా వుద్దేశము వెల్లడిపరచిన వినదయ్యెను. చదువుకొన్నయెడల ఆమెకు ఈతెలివితక్కువ వుండదుగదా ఆహా! విద్యచేతగలిగిన జ్ఞానము ఎంత యుపయోగము! అని తెలివి తేటలవిషయమై యేమేమో ఆలోచించుచుండ, నప్పటిస్థితికి కనుకూలముగా—తైలక్షీణ శీకటింట నొకదీపము బెట్టినభంగిగలైటిక్—అని యొకపద్యపాదము మనస్సునకు తట్టెను. అదిచూచి ధర్మపత్ని యీపద్యమును పూర్తిజేసెడు మహాత్ముడు నాకు భర్తయైన బాగుండును. అందుకు దైవప్రార్థనయే చేయవలసినపనియని దైవమును ప్రార్థించుచుండెను.

నాల్గవప్రకరణము.

తరువాతరామమూర్తి శాస్త్రులుగారికి స్నానమునకు వేళయయ్యెను. కోకిలాంబయు భర్తను స్నానమునకు బిలచెను. ప్రకాశమును వీధియరుగుమీఁగూర్చుండి పాఠము వల్లింపనియోగించి రామమూర్తిశాస్త్రులుగారు పెరటికిబోయి కోకిలాంబ నీళ్ళు తోడియిచ్చుచుండగా స్నానముచేయుచుండెను.

రా॥శా—అమ్మాయియేది? ఎప్పుడున్ను నావద్దకూర్చుని పాఠము చదివినట్లు వ్రాసినట్లు వినినట్లుచేయుచుండేపిల్ల నేడుఅప్పుడేవెళ్ళిపోయివచ్చినది ఏదీ! ఎక్కడికి వెళ్ళినది?

కో—ఇంట్లోపడుకుంది. చూడబోతే గుంటభడవేకాని దాని కెంతశేసి వూహాలండీ! చిత్రంచేస్తుంది.

రా॥శా—ఏమి. యేమివూహాలు చేసినది?

కో—ఊహాలా? ఆడగుంటలకు చెప్పకూడదు చెప్పకూడదు చెప్పవోద్దో అని

...కనీ దాన్ని కానూ!

...శా—ఏమిటిచెప్పదమే.

...ఇటూ? చదువు. నాయెమికెలుగాని ఆడవాళ్ళకి చదువెందుకు.

...గవుకొని ఏమిచేసినది? యిప్పుడేమి కొంపమునిగింది?

...? యింతకాలందాకా పెళ్ళిలేకుండా వుండడం బాగా

...శరం యెక్కువయింది.

రా॥ శా—ఏమిచేసినదో చెప్పరాదా? అది అటువంటిదికాదే. మహా బుద్ధిమంతురాలు.

కో—దానిష్టమ. ఆ రామావధానులుకొడుకు పనికిరాడట. దాని యిష్టం వొచ్చినవాడు కావాలట. బాగుందా? ఆడదనవలసినమాటలేనాయివి?

రా॥ శా—(చిఱునవ్వుతో) యింతేగద? ఏమోపెద్ద వుపద్రవము చేసివేసితివి. ఓసి మూర్ఖురాలా.

కా—అదుగో మీకు అలాగేవుంటుంది. దానికి చదువుచెప్పి పాడు చేసిన వారు మీరే. మీమీదే ఆ అక్షింతలగింజ.

రా॥ శా—(చిఱునవ్వుతో) కాదు. "తనయుడు చెడుగైన తండ్రితప్పు కూతురు చెడుగైన మాత తప్పు" అన్నారు గనుకఅమ్మాయితప్పులునీవి. అబ్బాయితప్పులునావి.

కో—ఇప్పుడు ఇలాగేసవ్వండి. తరువాత అయ్యోబుద్ధిచెప్పనియ్యక పోయినానుగదాఅనుకుంటారు.

రా॥ శా—నీబుద్ధికినువ్వు బుద్ధిచెప్పవలెనా? నీకెవరు బుద్ధిచెప్పను చదువుకుంటే చెడిపోతారని చెప్పేదానవు.

ఇట్టివాదములతో రామమూర్తి శాస్త్రిలుగారుస్నానముచేసి భోజనానంతరము తనగదిలో పండుకొనియుండగా ధర్మవతి తనభోజనమయినతరువాత పుస్తకము నిమిత్తమాగదిలోనికి వెళ్ళెను.

రా॥ శా—అమ్మా! మీఅమ్మతో యేమిటీ అన్నావు?

ధ—(తలవంచుకొని యూరకుండెను.)

రా॥ శా—రామావధానులు కొడుకుసంగతి నాకున్ను తెలుసును. వా డెందుకూ పనికిమాలినవాడు. నిన్నువాడికిచ్చే వుద్దేశము నాకులేదు. అది నం యత్త మీదను అప్పుడూరకున్నాను. నీకుమరివక తగినవరుణ్ణి ఆలోచిస్తూవున్నాను. మీఅమ్మ మూర్ఖురాలు. దానితో నీకెందుకు? ఊరకుండు.

ధ—(మిక్కిలి సంతోషమును సూచించుచున్న ముఖము లజ్జచే వంచి చి నగవునగుమనూరకుండి కొంతదడవునకు మెల్లగా) నాన్నగారూ—తెలిసినచీక నొకదీపముపెట్టినభంగి గగ్లైడిన్—అనగా యేమిటండీ?

రా॥ శా—ఇది మహాబాగావున్నదమ్మా. చంపకమాలలో నివు యెక్కడివిన్నావు?

ధ—లేదు- ఇది నాకేతోచినది. ప్రొద్దున్న ఈగ కొకపోవడంచేత మాఅమ్మకున్న తెలివితక్కువవిషయమై

దనీచీకటింటి దీపము బెట్టినట్లుగా అజ్ఞానికి విద్యచెప్పితే జ్ఞానముకలుగునని నేనేమేమో ఆలోచిస్తూవుండగా తట్టినయీమాట తట్టినది. ఈపద్యము నాయూహకనుగుణ్యంగా పూర్తిచేసినవారిని నేనుమెచ్చుకుంటాను.

రా॥శా—(ఆశ్చర్యమును సంతోషమును జెంది) అమ్మా! నీయూహ నాకు తెలిసినది. సంతోషమయినది. అట్లుపూర్తిచేసినవానికే నిన్నిచ్చి వివాహం చేస్తాను. సంతోషమేనా?

ధర్మవతి—చిరునవ్వునవ్వి,ముఖమున ఆనందమును లజ్జయుదోప జివ్వుననక్కడ నుండియవతలకు పుస్తకముబట్టుకొని వెడలిపోయెను.

రామశాస్త్రిలుతనమనమున నాచిన్నదాని తెలివితేటలకు పరమాశ్చర్యము నొందుచుండెను. చిన్ననాటనుండియు విద్యాభ్యాసము చేయుచు నీతివాక్యములువినుచు దుర్మార్గ సహవాసములు చేయక నేర్చిన విద్య నేర్పుగడిన బుద్ధిమంతులట్టి యాలోచనలు పుట్టుటకాశ్చర్యమేమి?

తరువాత రామమూర్తి శాస్త్రిలుగారు లేచి యరుగుపైని గూర్చుండియుండగా ప్రకాశమును ధర్మవతియునువచ్చి గూర్చుండి యిట్లని ప్రసంగింపసాగిరి.

రా॥శా—నాయనా! చిన్నబ్బాయి చదువుకోవడానికి రాకుండావున్నాడు. దౌర్భాగ్యుడు చెడిపోతాడు.

ధ—అవునండి. వాని దుండగీడుతనముకు మా అమ్మ తోడుపడుతూవుంటుంది. వాణ్ణి దండింపజూచితిమా అవిడకుకోపము.

ప్ర—నాన్నగారూ! నేనుచెప్పుతూవున్న ఆలోచనకియ్యకొనరైతిరిగదా.

రా॥శా—నాయనా! ఊరకుండు. మనపూర్వులయాధిక్యమైనా ఆలోచించవు. నేను ధనముకొరకు తుచ్ఛులనాశ్రయింపజాలనునుమా.

ప్ర—పెద్దనాయన విజయనగరమందలి వేదపాఠశాలలో అవధానులుగావుండి సమూరుడికి లౌకికవిద్య నేర్పించినాడు ఇంక పెద్దన్నయ్యకు ఆసంస్థానములోనే ప్పది రూపాయలవుద్యోగమిస్తారట. వారుచెడిపోయినారా?

రా॥శా—మా వెంకన్న స్వాధ్యాయమయితే చెప్పుకున్నాడుగాని అవివేకి. ద పాడుచేసి తానుచేస్తూవున్న వ్యాపారమేమిబాగున్నది? కు యిప్పుడు రాబడియెంత? అందులో వడ్డీలక్రిందపోయేదియెంత? చ్ఛులకు చాలునా. చాలదని నీచవృత్తులలో ప్రవేశించగలనా? చాలకపోతే

ప్ర—ఇప్పుడు చేయబోయే వివాహములకుగూడా ఋణమేనా?

రా॥శా—చేయవలెను. చేయకపోతే యెట్లాఅవుతుంది? నీపుట్టుకకూ అమ్మన్న పుట్టుకకూ చిన్నవాడిపుట్టుకకూ నీవుపనయనానికీ యెంతో గొప్పనుభోంది నాసరదా తీరేటట్టుగా చేసినాను. అట్లు వొక్కొక్క కార్యమే ప్రత్యేకము అంతగొప్పగా చేసినానుగదా. ఇప్పుడు నీవివాహమూ అమ్మన్న వివాహమూ సుబ్బారాయుడి వుపనయనమూ యిన్ని కార్యము లొక్కమారుగానే చేస్తూవున్నప్పుడెంత వుత్సవము చేయవలెను? నీవే ఆలోచించు. చేయకపోతే నాబుఱ్ఱమీద వెంట్రుక లుంచుతారా? భుక్తగారింట కార్యము అనగానే గ్రామమంతా సరేగదా, తోడి అగ్రహారములకు కూడా శుభలేఖలు వ్రాయవలెనుగదా. అంతా నీవెరుగవా యేమిటి!

ప్ర—అంతా నేనెరిగేవున్నాను. యేమిరాదలచుకొని వున్నదో రానియ్యండి. నేనేమిచెయ్యగలను?

రా॥శా—ఏమోయినాయనా అలాగంటూవున్నావు!

ప్ర—నాయనగారూ! మీకు కోపమువచ్చినా రానియ్యండిగాని మీరుచేస్తూవున్నకార్యము ఏమీబాగాలేదు.

రా॥శా—(కొంచెము కోపముతో) ఏమోయీ. నేనేమి బ్రహ్మయజ్ఞముమానినానా? పితృతర్పణం విడిచినానా? మీ మేనమామవలె వైశ్వదేవం వదలినానా? దేవతార్చనా, అతిథీ, అభ్యాగతీ, యేమి చెయ్యడంలేదు? మొన్నను నావద్దకు యాచనకువచ్చిన కూర్మావధానులు యేమన్నాడు నన్ను? "మీకంటె చక్కగా కాలక్షేపము చేసేవారులేరు" అనలేదూ? నీవువినలేదూ? నేను వీధిలోకి వెళ్ళినానంటే అందరూ నమస్కారాలు చేసేవారూ, దండములు పెట్టేవారూ, శ్లాఘించేవారూగదా? ఓహో! యేమనిచెప్పను? ఇకను నేనేదైనా కార్యము చేసితినా దేవ దుందుభులు మ్రోగవలెను; సంతర్పణ చేసితినా నేతి యేరుపాలేరువరదలయి పారవలెను; సాని మేళము లేనిదీ కార్యముచేయనే చేయను. మొన్నటి రామసాని భాగవతము మన వాకిటిలోనే కాలేదా? నీవేమో చిన్నవాడవు యెరుగక అంటూ వున్నావుగాని నన్నెరిగినంతవరకు ఎవరైనా నన్ను శ్లాఘించనివారు లేరు. నన్ను దూషించే నీవొక్కడవుతప్ప మరియెవ్వడూ లేడు.

ప్ర॥—మిమ్ము శ్లాఘించేవారు వెఱ్ఱివాగుకారు. ధనమును వ
ఎన్ని స్తోత్రపాఠములయినా యేకరువు పెడుతారు. అవివిని
అవివేకి. వివేకి అయినవాడు కీడుమేళ్ళను గుర్తెరిగి తన
తాడు. "ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికెగురునా" అ

కుటుంబము పోషించడమే భారముగావున్నప్పుడు ధర్మఖర్చులూ వేడుక ఖర్చులూ విపరీతముగాజేసే కుటుంబి కొద్దికాలములోనే ఫకీరుకాకమానడు.

“గీ॥ పిల్లికట్టునల కుబేరుండుదానైన । నాయమునకు వెచ్చమధికమైన । పేద యైనవాని పెనుద్దియైతగు । నాయమునకు వెచ్చ మల్పమైన॥” అను పద్యము తమరేకదా వినిపించుచిరి. లోకమంతా ధనముతోవున్నది. “క॥ ఒడమెగల పెడగు నైనను। పుడమింగలవారలెల్ల భూషింతురు శ్రీ । యెడబాసిన దూషింతురు । కడు పేదరికమునకంటె కష్టముగలదే॥” అన్నట్టుమీరు చేస్తూవున్న ఋణమువల్లనే మీకు న్న పచ్చికాస్తా వూడుతుంది. ఆతరువాతమీతో యెవరయినమాటయినా ఆడుతారా? యిప్పుడు శ్లాఘనచేసే నోళ్ళే అప్పుడుల్లంఘన చేస్తవి. గనుక సర్వవిధములచేతనూ పురుషుడు ధనమార్జించవలెను. “క॥ ధనమేజగతికిమూలము । ధనవంతున కిష్టమగు పదార్థములెల్లన్। దనచేతిలోనివగుటను। ధనమార్జింపంగ నెవ్వఁడంబునవలయున్॥” అను పద్యము తామ చిత్తగించరదా? ఇందుకు మనుష్యుడేదో వొక వ్యాపారము చెయ్యవలెను.—“ని, ర్వ్యాపారత్వమునసునిమి । కాపురుష గుణంబులంద్రు కౌరవ నాథా॥” అనివున్నది. “వ్యాపారము నీచవృత్తని”అని తమరంటారేమో! అదిసరికాదు. నామాటవిని విజయనగరము మహారాజులుంగారి సంస్కృతపాఠశాలలో వొక పండితుడు కావలెనట. తమరు అంధ్రగీర్వాణములలో మంచి పండితులుగనుక ఆ వుద్యోగంలో బ్రవేశించితిరా, మన ఋణములు తీరిపోతవి. మాతున్ను విద్యాభివృద్ధి కూడా అవుతుంది. అట్లాచెయ్యండి’ అని యనేకవిధముల బతిమాలిచెప్పగా రామమూర్తి శాస్త్రులుగారికి మిక్కిలి కోపమువచ్చినదిగాని యీచిన్నవాని వాక్యనిపుణతకు సంతోషించి శాంతించి కొంతసేపటికి “నాయనా! తుచ్ఛధనము నిమిత్తము నేనన్ని పాట్లు పడలేను. మరిఆస్తే చెప్పకోయి శ్రీరంగనీతులు” అనియూరకుండెను.

ధ—మొదటినుంచీ యెడుక్కపోవడంచేత యిప్పుడు కష్టముగా తోస్తూ వున్నది. అన్నయ్యా! యిందుకు కారణమేమనుకొన్నావు? తెలుసునా?

ప్ర—తెలుసున. (పెద్దనిట్టూర్పు పుచ్చి) అగ్రహారపు భూములుండడం. రాజులు ...హారాలు చేయ్యడంకాదుగాని పిళ్ళకొంపతీసి వీళ్ళను సోమగపోతులుగాజేసి ...నారు. ఏమికావలెనోకానీ నేనేమిచెయ్యగలను?

...చిన్నగుంటలకింత ఘోషయెందుకు? మీరు అజ్ఞానులు. మాపెద్దలనే ...ఈపాటి చాలించండి.

...చ్చినయెడల ఆయనమనస్సు నొచ్చునని వారూరకుండిరి.

...చునేవచ్చినది.

[సశేషము.] ఖండవిల్లి - రామచంద్రుడు.

పాంచాలీపరిణయము, ప్రథమాశ్వాసము. (౧౬-పుట శేషము)

శా॥ ముష్టిగ్రాహ్య బహూపవీతకము దోర్మూలాచ్ఛపచ్ఛోటికం
బష్టాధ్యాయ సమస్తపుస్తక వృతవ్యాసమ్ము రుష్ణానిమ
త్కృష్టాధోంశుక నాగవల్లి తురగస్థపాణ్యంజలి స్వస్తియా
శీష్టగ్రామ్య సుధీజనమ్ము చనుదెంచెం దత్పురీవీథికిన్
సీ॥ ఇప్పుడే తెంచితిరే లెస్సలా మీపురాణంబు విందురా రాచవారు
రామవధానికి క్షేమమా సామమాద్యంతముల్ మావద్ద నభ్యసించె
మాశిష్యుఁడే వారిమాధ్వరి పిన్ననాఁడ మును చెప్పితిమి కాండత్రయంబు
సోమయాజులహా కంటిమే హరిన్ మనజనార్దను సూత్రపార మెందాఁకవచ్చె
నారసింహాయ పేరిటి నడిమివాని। వడుగు చేసితిరో లేదొ పడుచు పెండ్లి
వింటిమే కద యనుకొంద్రు వీథిఁ జేరి। యుత్సవముఁ జూడవచ్చిన యూళ్ళద్విజులు
సీ॥ దట్టంబుగ నిటలపట్టిఁ బట్టియలుగాఁ బెట్టిన తిరుమణుల్ పేటులెగయ
గట్టిగాఁగఁ బ్రపన్న కట్టుగాఁ గట్టిన శీర్షంపుఁ దిరుముడి చేలలెగయ
మడకతోఁ బట్టుపచ్చడపుఁ గప్పులలోన జగ తిరుమణిపొడల్ సందడింప
నొకచంకఁ దిరిపగూడొక బుజంబునఁ దివాసానిన ముదిపిళ్ళ డంటినడువ
నళఘుసింగరి యుప్పలియప్పయాళు। వారుభట్టరు పాటరు వడఘునంబి
యప్పగారాదిగాఁగల యఖిలదేశ।వాసులాచార్యపురుషులు వచ్చిరచట
క॥ పుడమిన్స్వీకారించిన। వడితోఁ జేయూఁది శ్రీనివాసయ్యగారే
యడియేనని మొండొరులం। బడి రయగాం డ్రసలు వెంటపట్టన కచటన్
ఉ॥ చేదలిరద్దముల్ గొనలఁజేరిన వెండికడెంబులున్ సొడల్
పాదములున్ సొసల్ పసపుపట్టెలు వీనుల లక్కయాకులున్
బాదుకొనంగఁ బుట్టములు భాసిలఁ బ్రోల్లుడువంగ నేర్పరుల్
వైదికజాతి ముత్తయిదువల్ చనుదెంచిరి ప్రోలుచేరఁగన్
ఉ॥ జెట్టియు బక్కగొల్లలయును జేటికలిద్దఱు బంట్లు నెత్తిపైఁ
బెట్టిన బోనపుట్టికయుఁ బెంచినదాదియు మైలసంతఁగో
న్నట్టిహయంబుపై యరుసునప్పల బాపనవెచ్చగాఁ
జుట్టపు రాచపల్లకులు చూడఁగవచ్చె నృపాలు
చ॥ పసపిరుపూఁత మోమిరచ పట్టుపటంగవ
గసిబిసి యమ్మకమ్మనకుఁ గానివిజా
నసిమి బుజంబుపై నిసుపునాని కటీతటిఁ
కెసఁగిన కట్టుగట్టి యొకయింతి నడంగని రూర

ఉ॥ ఎద్దులఁ జూచి మెచ్చుటల నిద్దఱుముగ్గురు నవ్వులాడుచో
గ్రుద్దుల గుంటుపోక కొలికున్ బసమొట్టుల జొన్నదుక్కిలో
సుద్దులసుద్దపుం బరువుఁ జూపుటలం బెడమాటచల్లులన్
గద్దఱికోడెరెడ్లు నడగాంచిరి గంజిమడుంగు రింగులన్

ఉ॥ కట్టిన పెద్దపుట్టములు కమ్మలతోఁ బడి కేల్ గళంబులం
గట్టిన వెండిపాదములు గన్పడభర్తల నింటివద్దనే
పెట్టి తనూజుఁడల్లుఁడును బెద్దఱికంబున కంటివెంటరా
దిట్టలు రెడ్డిసాను లరుదెంచిరి పుక్కిటి వీడియంబులన్

ఉ॥ నట్టువముట్టుకాంద్రము కెలనం బొరికుండలు పువ్వుదండలున్
బట్టిన బూదిగిన్నియలు పక్కెరముల్ పయిగంటమగ్గపుం
బట్టురువారమట్టు శివబాపనతండము దండఁ గోఁడెకాం
డ్రట్టునిటున్ బరాబరుల నగ్రమునం దలికారులేగఁగన్.

శా॥ నీత్యానద్ధ విశుద్ధయాన మసకృద్వీటీద చేటీసుతాం
సత్యజ్ఞాత్మకరంబు పశ్చిమచర స్వస్వర్ణ సంధాయకా
ధ్యత్యానీత భటార్భకంబు జననీతాలక్రియం బర్థ
వన్నిక్షేపంబు దిగంతదేవగృహ గాణిక్యంబు చేరెంబురిన్

శా॥ లంకారాజ్య ధురంధరాభిముఖ లీలాభాష్య కృద్భవ్య ప
ర్యంకాభోగశయా శయార్పిత గదాహంకార నిర్భిన్నని
శ్శంకాతంక విశంకటాసుర శిరస్సంయుక్త ముక్తామణీ
పంకానద్ధ కిరీటపాటన పటుత్వాశాయుధా శాంబరా
ిటంకాంఖాణ ఘృణీ ప్రావృట్కాల పయోదరచిత వేణువినోదా
ాడుత నాచమాముఖ| నిటాక్షముక సకలసుకవినికర చకోరా
॥ మరుద్వ్రతా సుధాప్రవాహ మధ్యహృద్య మందిరా
మరుద్వృధా విరోధకృద్వి మర్దనాసికుర్దనా
ధాతుకార్థ బద్ధగంధ వాహనా
.కాప్తగుప్త గోత్రజైత్రకీర్తికా.
ద్రకవి పట్టభద్ర కాద్రవేయాధిప వరసమాగత
కామానిప్రబోధ బుధకవిసార్వభౌమపౌత్ర
గధేయ మూర్తి నామధేయ ప్రణీతంబైన
ధంబునందుఁ బ్రథమాశ్వాసము

పాంచాలీపరిణయము.

ద్వితీయాశ్వాసము.

క॥ శ్రీరంగధామపోషిత। సారంగలలామ చక్రశంఖప్రేంఖ
ద్గౌరంగసీమకమలా। నారంగఫలామలస్తనన్యస్తకరా.

వ॥ అవధరింపుము జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె

శా॥ గాంధారీతనయాగ్రణీరచిత లాక్షాగేహ భూహవ్యవా
ట్సంధింజిక్కక యేకచక్రపురి భిక్షాదీక్షసంసార దు
స్సింధుందాటి ధరాసురాకృతులతో శ్రీసత్యవత్యాత్మజా
జ్ఞం ధర్మానిల శక్రభూముఖులు పాంచాలోత్సవోత్సాహులై.

చ॥ అలఁతియరంగుముంజవికె యావపుబూడిద పూఁతకోఁత పెం
కలమ దురందునిండు ఘటికాక్రయధాన్యపుఁ గువ్వలాసనం
బులు గోనెతోళ్ళ జాగిలపు ముంగిలిచట్టులు చట్టిమూఁతలుం
గలుగు కులాలగేహము ప్రఘాణము చేరిరి పాండునందనుల్.

క॥ అట్టియిలుకాఁపుఁ బొడగని। సెట్టీ యీపూఁటకిట వసించెదమిమ్మా
పట్టని యచ్చటఁగుంతిని। బెట్టి నృపులుచనిరి ధరణి భృన్మణిపురికిన్

వ॥ చనిచని పలుచని రాచనిలయంబులు దెలుపని వెలిపాళెంబు
లడంచిన జడ చిత్రవర్ణ పర్ణతూర్ణ రతగపతగక్షత గాత్ర శతపత్త్ర
త్రా కలితాభినవ సౌరభ సౌభాగ్య నభస్వద్విభవ పరాభవ విభావిత
భారంబగు పరిఘాపారవారంబు విడిచి యరాబులోనడిచి ధరా
బంబు వెంబడింబడి యంబడరిన యంగడియంగడిం గడచి
చరణపట్టాంబర డంబర నూతన కేతన చామరస్తోమ రమ
జపాకిసలయప్రసూన నానావితాన కాయమాన వితా
కాశ రహితప్రవేశ కురుకురుకాశ కరూశ కో
సల స్కంధావారంబులు చేరి తదీయ భూరిభేరీ శంఖపట
విశృంఖల ఘోషణాశేషమానుష కోలాహలంబులచే
భంగి వెయ్యేరుఁ బైయేరులు దెంచుకొన్న తెఱంగునన స
బుల చందంబున ఘూర్ణిల్లుచున్న ప్రజంగాంచి
ప్రణామోపగూహనంబును బరస్పరబంధువృత్తా

పరిణయపత్రికాసరణ కంపితోత్తమాంగంబును గగనయంత్ర విలోకన నిటలతటఘటిత ప్రసృతిపాణియు నిజసహచర సుహృద్వియోగ ముహుర్ముహు ర్బాహుతలాహ్వాన పాదాంగుష్ఠ దీర్ఘోత్క్షిప్త దాశావలోకియు శ్రవణరాహిత్య హస్తమస్తాభినయ వార్తా ప్రవర్తకంబును ద్రౌపదీ కృశోదరీ దర్శన వసంతసమయా వ్యధారధాంగాప్తావ లోకనా కులంబును బాంచాలీ సమాగమన కాలక్షేప నిజనివేశ పౌనఃపున్యగమనా గమన కేవల వలమానమానసంబును నైన మానవసంఘంబునడమం జొచ్చి సమీహిత సమీప సమీచీన చీనాంశుకాంచల సంస్పృష్టిమాత్ర సంతుష్టచిత్తులను వృత్తవక్షో రుహాముఖ క్షణదాధ్యక్ష వీక్షణ క్షణక్షత క్షణక్షణ క్షుత్పిపాసాక్లేశులను నిర్దయ సమ్మర్ద మధ్యమిథ్యామధ్య హాస తుములటాకులస్థల కులవిమర్శి దూరదర్శి విపశ్చి ద్వటులను ననేకహాయనంబుల కగపడి యొండొరులం గొంగులాడిసి వ్యవసాయ వ్యవహార ఋణవ్యాజంబుల కెదురుపలుకులం గొట్టులాడు నాగ్రహారిక గ్రామ ణులను గాలుమెట్టుటకుం గేలుదట్టుటకుం జీరచించుటకుం గేరడించుటకు నిష్టం కించి ముష్టాముష్టిఁ గచాకచిం గలహించువారల వహించుకొని చేపట్లకుం బూను జానపదులను బదుగురైదుగు రత్తఱి సద్దులై పిడిగ్రుద్దులాఁటకుఁ గాలుద్రవ్వ నితరేతర త్రుటితోపవీత జానుతలాంగుళీ పంచకసంచర దుష్టపరిభ్రష్ట పరిణయా ష్టాదశవత్సర మత్సరభూవియచ్చర వత్ససముచ్చయంబులనుజూచి నగుచు సవ్య సాచిముఖులు కృతహోమధూమ ప్రకాశంబు వినిర్మితయంత్ర మత్స్యంబు గంధా క్షతసూ[illegible]ర్చిత పంచకాండ ప్రకాండ కోదండదండంబు చతుశ్శిమా పరి వాసనాలంకృత సర్వసర్వంసహాధిప విరచిత సమంచన్మంచ సంచ రాలగోత్రాకళత్ర వేత్రధారాదూర నివారిత మనుజవ్రజంబు మహా లంబి చర్మభస్త్రికా శస్త్రపన్నీర ధూతధూళిపాళిభరంబు క్రమ ఘుమఘుమాయమానంబగు రంగప్రదేశంబు ప్రవేశించి రంత.

హురుముంజి చౌకారపు ముత్తియంబు చే
...లను జొక్కపుపంజుల కమ్మలుంచి య
...యమ్ములు గొమ్మని వ్రేలిపచ్చరా
...నూభవఁదల్లి వంపిన...
...లు మోయఁ గంకణకరాజ్ఞహతిఁ గాంచి గల్లుమనఁగఁ
...ంపమొందఁ గంబుకంధర యంతఃపురంబు వెడలి.
...ఁ బవళింప మెట్టికపై యంఘ్రి మెలఁతయొత్త
...బొప్పఁ గడమకేల్ విడిబంతిఁ గౌఁగిలింప